




# విజయభాను

40 Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, శనివారం 12-08-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 331 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## వెంకయ్యనాయుడు అను నేను..



### భారత ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేసిన తెలుగుతేజం

### దర్బార్‌హాలులో ప్రమాణం చేయించిన రాష్ట్రపతి కోవింద్

న్యూఢిల్లీ: దేశంలో రెండో అత్యున్నత రాజ్యాంగ పదవిలో తెలుగువారైన వెంకయ్యనాయుడు ఆశీనులయ్యారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాలులో శుక్రవారం ఉదయం భారత ఉపరాష్ట్రపతిగా ఆయన ప్రమాణం చేశారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్.. వెంకయ్యతో ప్రమాణం చేయించారు.

వెంకయ్య నాయుడు అను నేను.. రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత ప్రదర్శిస్తానని ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తున్నా అంటూ హిందీలో ప్రమాణం చేశారు. అనంతరం పుస్తకంలో సంతకం చేశారు. కొత్త ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును మొదటిగా రాష్ట్రపతి కోవింద్ అభినందించారు. అటుపై మొదటి వరుసలో కూర్చున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు.. ఉపరాష్ట్రపతికి నమస్కరించారు. 10 నిమిషాలపాటు సాగిన ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, విపక్షాలకు చెందిన కీలక నేతలు, రాష్ట్రాల సీఎంలు, పలు దేశాల రాయబారులు, ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి ముందు రాజ్‌ఘాట్‌కు వెళ్లిన వెంకయ్య.. జాతిపిత మహాత్మాగాంధీకి నివాళులు అర్పించారు. సర్దార్ వల్లభాయి పటేల్, దీన్‌దయాళ్ ఉపాధ్యాయలకు కూడా వెంకయ్య పుష్పాంజలి ఘటించారు.

## మొట్టమొదటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడే

- స్వాతంత్ర్యానంతరం జన్మించినవారిలో ఆ పదవి చేపట్టిన తొలి వ్యక్తి
- రాజ్యసభలో గుర్తుచేసిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: భారత 13వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన ముప్పవరపు వెంకయ్య నాయుడు అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పుట్టినవాళ్లలో.. ఉపరాష్ట్రపతి చేపట్టిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచారు.

ఈ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో తరువాయి 2లో

## కొత్త ఓటర్లను నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్లతో ఎన్నికల అధికారి వీడియోకాన్ఫరెన్స్



విశాఖపట్నంః ఓటర్ల నమోదుకు సంబంధించి అన్ని జిల్లాలలోను కొత్తగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ (ఇఆర్‌ఓ) నెట్‌ను ప్రారంభించాల్సిందిగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 18 సంవత్సరములు నుండి 19 సంవత్సరాల నూచన ఓటర్లను నమోదు చేయాలన్నారు. ఓటర్ల లిస్టులు, సిడిలు అమ్మకాలకు సంబంధించి వచ్చే ఆదాయాన్ని నివేదిక పంపించాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ కింద ఫారం 6, 7, 8, 8ఎలలో ఎన్‌రోల్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి, డిస్పోజ్ చేసిన వివరాలను తెలియజేయాలన్నారు. ఇవిఎం మిషన్‌లకు వివ పాట్ మిషన్‌ను అమర్చాలని, ఇవిఎంలను జాగ్రత్త చేయడానికి గోడౌన్‌లను నిర్మించడానికి అయ్యే ఖర్చు వివరాల నివేదికను పంపాలన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 18-19 మరియు 20-29 సంవత్సరాల వారికి ప్రత్యేక డ్రైవ్ కింద ఓటర్ల నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఫారం 6, 7, 8, 8ఎలలో నమోదు చేశామన్నారు. ఓటర్ల లిస్ట్‌లో డెత్ కేసులకు సంబంధించి తీసివేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మూర్తి, ఎన్‌ఐసి పాషా తదితరులు పాల్గొన్నారు.



## జగన్ ఉన్మాదం తారాస్థాయికి చేరుతోంది

అమరావతి: వైకాపా అధినేత జగన్ ఉన్మాదం రోజురోజుకీ తారాస్థాయికి చేరుతోందని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. జగన్ అధికారం కోసం ప్రజలకు కీడు చేసేందుకు కూడా వెనకాడట్లేదని ఆరోపించారు.

తన రాజకీయ జీవితంగా ఇలాంటి విపరీత ధోరణి ఉన్న నేతను ఎన్నడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ తరువాయి 2లో



## నంద్యాలను మరో పులివెందుల చేస్తా

- ప్రజలు ధర్మాన్ని కాపాడాలి
- ప్రలోభాలకు గురి కావద్దు
- మూడో రోజు రోడ్‌షోలో జగన్

నంద్యాల: ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు నంద్యాల ఉప ఎన్నిక ద్వారా ప్రజలు తీర్పు ఇవ్వాలని ప్రతిపక్ష తరువాయి 2లో

## ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి మంత్రి గంటా శుభాకాంక్షలు



విశాఖపట్నం భారత ఉపరాష్ట్రపతి పీఠాన్ని అధిష్టిస్తున్న ముప్పరపు వెంకయ్య నాయుడుకి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు జిల్లాలో చవటపాలెం అనే కుగ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన వెంకయ్యనాయుడు స్వయం కృషితో ఆసాధారణ వాగ్ధాటి, నాయకత్వ పటిమతో అంచెలంచెలుగా గల్లీ నుండి ఢిల్లీ వరకూ ఎదిగిన గొప్ప ప్రజానాయకుడు అని కొనియాడారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనే చందంగా విద్యార్థి దశనుండే వెంకయ్యనాయుడు అచంచల వాగ్ధాటి, నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తూ పలువురిని ఆకర్షించే వరని ప్రశంసించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చదువుకునే రోజుల్లో విద్యార్థి సంఘం నాయకుడిగా పలు కార్యక్రమాలు, ఆందోళనల్లో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఏ విధంగానూ నష్ట పోకూడదనే దృక్పథంతో కృషి చేశారని, కేంద్రం నుండి అందాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను సకాలంలో రాష్ట్రానికి అందేలా తరువాయి 2లో

## డీఎంకే వేడుకల్లో రజనీ, కమల్‌హాసన్



చెన్నై: తమిళనాడులో ప్రతిపక్ష పార్టీ ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే)కు చెందిన పార్టీ పత్రిక మురసోలి ప్రారంభించి నేటికి 75 సంవత్సరాలు. ఈ సందర్భంగా డీఎంకే పెద్ద ఎత్తున ప్లాటినమ్ జూబ్లీ వేడుకలను గురువారం చెన్నైలో ఘనంగా నిర్వహించింది. ఈ తరువాయి 2లో






### టేకిట్ ఈజీ



నంద్యాల ఉప ఎన్నికల జోరు చూస్తుంటే ప్రచారాల పండగలా కనిపిస్తోంది. మరి విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి!!

## మూడు రాష్ట్రాలలో సమున్నత కీర్తి పతాకం

### నేడు గీతం 'వర్సిటి 37వ వ్యవస్థాపక దినోత్సవం




సాగర్‌నగర్‌: గీతం విశ్వవిద్యాలయం.. రాష్ట్రంలోనే కాదు బహుశా దేశం మొత్తం మీద ప్రస్తుతం ఈ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ప్రపంచ శ్రేణి మౌళిక సదుపాయాలు, పిహెచ్‌డి అర్హతగల అధ్యాపక బృందం, విదేశీ విశ్వవిద్యాలయా లతో సంబంధాలు, ప్రముఖ పరిశోధనా సంస్థలతో కలసి ఉమ్మడి అధ్యయనాలు ఇలా ఒకటేమిటి ప్రతి కోణంలోనూ విశేషాలను ప్రోది చేసుకుంటూ జాతీయ స్థాయిలో విద్యార్థులను ఆకర్షిస్తూ తన ప్రత్యేకతను నిలుపుతూ సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో సమున్నత ప్రాంగణాలు కలిగిన గీతం విశ్వవిద్యాలయం కీర్తి పతాకం నేడు ఆంధ్రుల విజయ చిహ్నంగా జాతీయ స్థాయిలో రెపరెపలాడుతోంది.

వృత్తి విద్యలలో పారిశ్రామిక అవసరాలను గుర్తిస్తూ యువతకు ఉపాధి అవకాశాలను పెంచే విధంగా 1980 సంవత్సరంలో ఏర్పాటైన గీతం విద్యా సంస్థ నేడు దేశంలోనే అత్యున్నత ఉన్నత విద్యా పీఠంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో వేలాది మంది విద్యార్థుల జీవితాలలో విద్యా జ్యోతులను వెలిగిస్తోంది. ఆగస్టు 12వ తేదిన 37 సంవత్సరాలు తరువాయి 2లో

# ఘనంగా యుటిఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవం



రావులపాలెం : రావులపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద యు.టి.ఎఫ్ 44 వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు కె. లక్షీపతిరావు అధ్యక్షత వహించగా, కార్యదర్శి నక్కా డేవిడ్ రాజు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్. జ్యోతిబసు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఉపాధ్యాయ సమస్యల అవిశ్రాంత పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిందని, ఉపాధ్యాయ సంక్షేమానికి, సమాజ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేసారు. ప్రస్తుతం జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో వెబ్ కౌన్సిలింగ్ విధానాన్ని రద్దు చేయించి, ఇదివరలోలాగే టీచర్ల బదిలీలు జరిపించడంలో యుటిఎఫ్ కృషి ప్రధానమైనదని ఆయన అన్నారు. సామాజిక సేవలో భాగంగా రావులపాలెం మండలంలో ఎంపిక చేయబడిన నాలుగు గ్రామాల్లో సాయంకాలపు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, మెరుగైన విద్య కోసం యుటిఎఫ్ ఎప్పుడూ కృషి చేస్తుందని తెలియజేసారు. అనంతరం సత్యసాయి దివ్యాంగుల ఆశ్రమాన్ని వారు సందర్శించి యుటిఎఫ్ మండల శాఖ తరపున నిత్యావసర వస్తువులు, సబ్బులు, పెన్నులు, పెన్సిళ్ళు, స్వీట్లు వారికి అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వై.వి. బాలాజి, కె. అర్జునరావు, సి.హెచ్. శ్రీధర్, బి. నాగేశ్వరరావు, ఆర్. రమేష్, పి.వి.వి. సుబ్బరాజు, సి.హెచ్. కృష్ణమూర్తి, జి.ఎస్.ఆర్. ప్రసాద్, యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం



రావులపాలెం : మండల పరిధి దేవరపల్లి లో ఆంధ్రప్రదేశ్ ఎస్‌టి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జరిగిన సభలో ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు సింగం పట్టాభి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గిరిజనులు అందరూ ఐక్యంగా ఉండాలని, ప్రభుత్వం గిరిజనులకు కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకొని అందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిధి మంగర శ్రీనువాసు మాట్లాడుతూ ప్రతి గిరిజనుడు విద్యావంతులు కావాలని, విద్యతోపాటు ఆర్థికంగా ఎదగాలని, అందుకు ప్రభుత్వం సహకరించాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగం కృష్ణ, కుర్రా శ్రీను, భారత శ్రీను, సింగం గోవిందు, సమతం నాగేశ్వరరావు, లోకుల శ్రీనివాస్, నాని, బిఎస్‌పి నాయకులు రాయుడు సత్తిరాజు, సాకా రాజారావు, ముప్పిడి వెర్రియ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల మృత వీరులకు ఘననివాళి




పిఠాపురం : రిజర్వేషన్లకోసం పోరాటం చేసి వీరమరణం పొందడం మాల జాతి గర్వించదగ్గ విషయమని మాల మహానాడు మండల అధ్యక్షుడు ఇజ్జన చలపతిరావు పేర్కొన్నారు. మండలంలోని నరిశింగపురం గ్రామంలో శుక్రవారం మాల మృతవీరుల సంస్కరణసభ జరిగింది.

తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారభించగా నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు కొంగు నూకరాజు మాట్లాడుతూ 1997 సంత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ కులస్థులను ఎ బి సి డిలుగా వర్గీకరించి మాల, మాదిగ, ఉపకులాల మధ్య చిచ్చు రగిల్చి ఐక్యతను దెబ్బతీసిందని అటువంటి సమ యంలో దివంగత పి.వి.రావు మాల మహానాడు ఏర్పాటు చేసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టగా ఈ ఘటనలో రామంచంద్రపురం నివాసి పాణంగి శేషయ్య, ఒంగోలుకు చెందిన గోపతోట నారాయణలు మృతి చెందారు. కాబట్టి వారి ఆత్మకు శాంతి కలగాలంటే భవిష్యత్తులో మాల మహానాడు ఉద్యమం బలోపేతం అవ్వా లని పిలుపునిచ్చారు.

అలానే వర్గీకరణకు మద్ధతుయిచ్చే ఏ ప్రభుత్వానికైనా బుద్ధి చెప్పడానికి మాలలు సిద్ధంకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దారా ప్రభాకరరావు, నియోజకవర్గ సభ్యుడు కాటూరి బాబురావు, అప్పలరాజు, రమేష్, సురేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

పిఠాపురం : శ్రావణ మాసం సంధర్భంగా మూడవ శుక్రవారం స్థానిక పాదగయ క్షేత్రంలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఉదయం నుండే మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకోగా మూడు దఫాలుగా వ్రతాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పదవ శక్తి పీఠమైన పూరుహూతిక అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయ వర్గాలు వ్రతాల్లో పాల్గొన్న సుమారు 2100 మంది మహిళలకు చీర, జాకెట్టు అందజేశారు. టిక్కెట్లు కేవలం 2100 మందికి అందజేసినా రెట్టింపు సంఖ్యలో మహిళలు ఈ వ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొండేపూడి ప్రకాష్, ఈఓ దారబాబు ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



రావులపాలెం : మండల పరిధి ఈతకోటలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అత్యంత ఘనంగా అమ్మవార్కి ఉదయం నుండి విశేష అభిషేకాలు నిర్వహిం చారు. ఈ సందర్భముగా ఆలయ అర్చకులు శివకోటి దుర్గా చంద్రశేఖర్ మాట్లాడు తూ శుక్రవారం అమ్మవార్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తే అందరూ పాడి పంటలతో, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో తులతూ గుతూ అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులవుతారని అన్నారు.

శ్రావణ మూడవ శుక్రవారం కావడంతో గ్రామం నుండే కాక చుట్టు ప్రక్కల గ్రామాల్లోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం భక్తులతో కిటకిట లాడడంతో ఆలయ కమిటీ ఛైర్మన్ జనిపిరెడ్డి గోవిందరావు, సభ్యులు గంధ్రోతు దుర్గా సురేష్, కొప్పినీడి రాము, వత్సవాయి బాబిరాజు, కంచర్ల బాబ్జి, నాగిరెడ్డి దుర్గారావు, వెలుగట్ల రామకృష్ణ, నానవరపు రాధయ్య, మానే అన్నవరం, గంధ్రోతు సత్యనారాయణ తదితరులు భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాటు చేసారు.

# తెలుగు సాహిత్యానికి జాతీయ గుర్తింపు రావాలి

విశాఖపట్నం : తెలుగు సాహిత్యానికి జాతీయ గుర్తింపు రావాలని కేంద్ర సాహిత్య అకాడమి ప్రధాన కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగ సమావేశ మందిరంలో భువన్ కల్చరల్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా నూరు కథలతో కూడిన కథానందనం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు కథలు కేవలం రెండు రాష్ట్రాలకే పరమితం అయిపోతున్నాయన్నారు. దేశంలోని ఇతర ప్రాంతీయ భాషలలోనికి, హిందీ, ఆంగ్ల భాషలోనికి అనువాదం జరగాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా తెలుగు కథకు జాతీయ స్థాయిలో గుర్తింపు అందుతుందన్నారు. దేశ సాహిత్యంలో తెలుగు సాహిత్యం స్థానం సుస్తిరం అయ్యే దిశగా కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కథానికకు విశ్వసాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. పత్రికలలో కథానికలు ప్రచురించడంతో మంచి దశ ప్రారంభమైందన్నారు.

కథానిక ప్రచారకర్త, రచయిత సమావేశ అద్యక్షులు వేదగిరి రాంబాబు మాట్లాడుతూ రచయిత మానవతా వాది కావాలన్నారు. విద్వత్తుతో పాటు నిజాయితీ ఉండాలన్నారు. రచయితలు మంచి వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలన్నారు. రచయిత ఆలోచనలు, భావాలే కథలలో దర్శనమిస్తాయన్నారు. ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ సాహిత్యాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలకు వర్సిటీ పరంగా తగిన సహకారం అందిస్తామన్నారు. భారత సంస్కృతిని ప్రతిబింబించేదిగా సాహిత్యం నిలుస్తుందన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## మొట్టమొదటి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడే

గుర్తుచేయగానే సభ్యులంతా చప్పట్లతో హర్షాతిరేకాలను వ్యక్తంచేశారు. వెంకయ్య..1949, జూలై 1న ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా చవటపాలెంలో జన్మించారు. రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం తరువాత జన్మించినవాళ్లలో ఉపరాష్ట్రపతి అయిన మొట్టమొదటి వ్యక్తి వెంకయ్య నాయుడు గారు. ఇదొక అరుదైన సందర్భం. కేంద్ర మంత్రిగా దేశానికి ఆయన ఎంతో సేవ చేశారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన విజయవంతం అయినందుకు ఎవరినైనా అభినందించాలంటే, అది ఒక్క వెంకయ్యను మాత్రమే! ఆయన తెలుగులో మాట్లాడితే సూపర్‌ఫాస్ట్‌గా ఉంటుందని, ఇన్నాళ్లు మాలో న్యాయవాదిలా కలిసుండి, ఇప్పుడు న్యాయమూర్తిలా ఛైర్మన్ స్థానంలో కూర్చున్నారు అని వ్యాఖ్యానించారు.

## నంద్యాలను మరో పులివెందుల చేస్తా

నేత ప్రజలను కోరారు. పులివెందులను అభివృద్ధి చేసినట్టే నంద్యాలను అదేస్థాయిలో అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. నంద్యాల మండలంలో క్రాంతినగర్, చాపిరేవుల గ్రామాల్లో మూడో రోజు రోడ్‌షో నిర్వహించారు. చంద్రబాబు ఓటర్లకు ఎరవేస్తున్నారని, బుజ్జగింపులు, బెదిరింపుల ద్వారా ప్రలోభాలకు గురి చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ధర్మం వైపు నిలబడి ధర్మాన్ని కాపాడాలని కోరారు.

## జగన్ ఉన్మాదం తారాస్థాయికి చేరుతోంది

ఔన్నత్యానికి జగన్ కళంకం తెస్తున్నారని ఆక్షేపించారు. ముఖ్యమంత్రి ఎన్ని తిట్లు తిడితే అన్ని ఓట్లు పడతాయని జగన్‌కు ఎవరో చెప్పినట్లున్నారని ఎద్దేవా చేశారు. సీఎం పదవి దక్కదనే అక్కసుతోనే జగన్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని.. ఉన్మాద లక్షణాలున్న ఇలాంటి నాయకుడు ఇలాంటి ప్రతిపక్షనేతగా పనికిరాడన్నారు. జగన్ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం స్పందించి కఠినచర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## డీఎంకే వేడుకల్లో రజనీ, కమల్‌హాసన్

వేడుకలకు సూపర్‌స్టార్ రజనీకాంత్, విలక్షణ నటుడు కమల్‌హాసన్, ప్రభుతో పాటు పలువురు తమిళ సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల వల్ల ఈ వేడుకల్లో కరుణానిధి పాల్గొనలేకపోయారు. దాంతో ఆయన కుమారుడు డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

డీఎంకే అధినేత కరుణానిధికి 18ఏళ్ల వయసు ఉన్నప్పుడు ఈ మురసోలి పత్రికను ప్రారంభించారు. ఆగస్టు 10, 1942న తొలి మురసోలి పత్రిక విడుదలైంది. పెన్ నేమ్ చేరన్ పేరు మీద కరుణానిధి రచనలు చేసేవారు. ఏడు దశాబ్దాలుగా నిర్విరామంగా ఈ పత్రిక కొనసాగుతోంది. ఇప్పటికీ రోజుకు దాదాపు 60వేల ప్రతులు అమ్ముడుపోతున్నాయి.

## మూడు రాష్ట్రాలలో సమున్నత కీర్తి పతాకం

పూర్తి చేసుకుంటున్న గీతం విశ్వవిద్యాలయం నేడు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎమ్‌హెచ్‌ఆర్‌డి) చే దేశంలోని అగ్రశ్రేణి డీమ్డ్ విశ్వవిద్యాలయంగా కీర్తి ప్రతిష్టలను అందుకుంటోంది. జాతీయ స్థాయి విద్యా ప్రమాణాల అంచనా సంస్థ యుజిసికి అనుబంధంగా గల నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) చే 'ఎ+' గ్రేడ్ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది. యుజిసి నుంచి 12బి హోదా పొందిన ఏకైక డీమ్డ్ విశ్వవిద్యాలయంగా 160 కి పైగా పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వంచే ఇండస్ట్రియల్ రీసెర్చ్ సెంటర్ గుర్తింపు పొందింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌తో సహా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, లారెస్ ల్యాబ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఐబిఎమ్, ఎరిక్‌సన్ ఇండియా, జపాన్‌కు చెందిన ఇసాయ్ ఫార్మా వంటి 50 సంస్థలతో అవగాహనా ఒప్పందాలను కలిగి ఉంది. పిహెచ్‌డి ప్రధాన అర్హత గల బోధనా సిబ్బంది పర్యవేక్షణలో కోర్సుల నిర్వహణతో పాటు ప్రత్యేకించి నాలుగు ప్లేస్‌మెంట్ సెంటర్‌లను నిర్వహిస్తోంది.

*సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా గుర్తింపు:*

గీతం విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ రంగంలో నిర్వహిస్తున్న పరిశోధనలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గీతం ను బయోటెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా గుర్తించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బయోటెక్నాలజీ రంగం పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను గీతం విశ్వవిద్యాలయం సిఓఇ లో రూపొందించాలని నిర్ణయించారు. అదే విధంగా గీతం విశ్వవిద్యాలయం కేంద్రంగా ఫిన్‌టెక్ అకాడమిని దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఫిన్‌టెక్ వేలీ కి అవసరమైన మానవ వనరులను తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

గీతం ఆసుపత్రి వైద్య కళాశాల:

సామాన్యులకు ఉచితంగా వైద్య సేవలను అందించడానికి గీతం విశ్వవిద్యాలయం నెలకొల్పిన గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ జిమ్‌సర్ ఆసుపత్రి ద్వారా గత మూడు సంవత్సరాలుగా నిరుపమాన సేవలను అందిస్తున్నారు. సావిత్రి ప్రసూతి పథకం, పట్టాభిషేకం సీనియర్ సిటిజన్ పథకం వంటివి వేలాది మంది పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయి. గీతం వైద్య కళాశాల రాష్ట్రంలోనే తొలి డీమ్డ్ విశ్వవిద్యాలయ వైద్య కళాశాలగా పేరు పొందింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల విద్యార్థులకు గీతం విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది.


గీతంలో చేరడమంటే విద్యార్థులు, తల్లిదండ్రులు కలలు కనేలా చేయడంతో పాటు వారి నమ్మకానికి ప్రతిగా నిలుస్తోంది. గీతం విశ్వవిద్యాలయం అందించే ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, లా, మెడిసిన్, నర్సింగ్, అంతర్జాతీయ వాణిజ్యం లతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణతను పెంచే విధంగా 147 కు పైగా గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను గీతం విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది. దాదాపు 20 వేల మంది విద్యార్థులు, 12 వందల మంది పరిశోధక విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయంలో నేడు ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు. బోధనతో పాటు పరిశోధనలను ప్రోత్సహించే విధంగా 150 కి పైగా భారీ పరిశోధనా ప్రాజెక్టులను గీతం విశ్వవిద్యాలయం చేపట్టడం విశేషం. స్థానిక పరిశ్రమలకు కన్సల్టెన్సీ సేవలను సైతం అందిస్తూ గీతం విశ్వవిద్యాలయం తన ప్రత్యేకతను చాటుతోంది. విశాఖ, హైదరాబాద్, బెంగళూరులలో ప్రశాంత వాతావరణంలో నెలకొల్పిన విశాలమైన ప్రాంగణాల లో ఇంటివద్ద ఉండి చదువుతున్నట్లుగా భావించే విద్యార్థులు ఉద్యోగాలు సాధించడమే కాక స్టార్టప్ కంపెనీలను సైతం ప్రారంభిస్తూ గీతం విశ్వవిద్యాలయం ఖ్యాతిని విస్తరింపచేస్తున్నారు.

## ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి మంత్రి గంటా శుభాకాంక్షలు

అన్ని విధాలుగా సహకరించారన్నారు. విశాఖ జిల్లాపై వెంకయ్యనాయుడికి ఎంతో మక్కువ, మమకారం ఉన్నాయని, కేంద్ర మంత్రిగా ఆయన విశాఖకు సాధ్యమైనంత మేలు చేసేందుకు ప్రయత్నించారని, పలు జాతీయ స్థాయి విద్యా సంస్థలు విశాఖలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారని, పలు జాతీయ స్థాయి విద్యా సంస్థలు విశాఖలో ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయిలో సహకరించారని కొనియాడారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేస్తున్నప్పుడు రాష్ట్రానికి పెద్ద ఎత్తున గృహాలు మంజూరు చేశారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించి దేశానికీ,రాష్ట్రానికీ, ప్రత్యేకించి విశాఖ జిల్లాకు మరిన్ని ఉత్తమ సేవలందజేయాలని ఆయన అభిలషించారు.

# నవరత్నాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళండి

## వైసిపి నేత గొల్ల బాబూరావు



పాయకరావుపేట : బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం పార్టీ ప్రక టించిన నవరత్నాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని వైసిపి రాష్ట్ర ప్రధా న కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. తన జన్మది నం సందర్భంగా పాయకరావుపేట లోగల వైఎస్సార్ విగ్రహం వద్ద వైసి పి కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసిన బాబూరావును వైసిపి శ్రేణులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ తన పుట్టినరోజు సం దర్భంగా కార్యకర్తలు చూపించిన అభిమానాన్ని ఎన్నటికీ మరువజాలనన్నారు. తనను ఆదరిస్తున్నట్లే రానున్న కాలంలో పార్టీకోసం పనిచేసి అధికారంలోకి తీసుకురావటానికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలన్నారు. జడ్పీ వైసిపి పక్ష ఫ్లోర్ లీడర్ చిక్కాల రామారావు మాట్లాడుతూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకునే బాబూరావు నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని భావిస్తున్నామన్నారు.

ఎంపిపి అల్లాడ శివకుమార్ మాట్లాడుతూ బాబూరావు మంచి తనమే రాజకీయాల్లో ఆయన్ని ముందుకు తీసుకు వెళుతుందన్నారు. పార్టీ మండల కన్వీనర్ ధనిశెట్టి బాబూరావు మాట్లాడుతూ కార్యకర్త లకు వెన్నంటి నిలిచే బాబూరావు సేవలు భవిష్యత్ లో మరింత విస్త రించాన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా మాట్లాడుతూ సమర్థ వంతమైన ప్రభుత్వ అ ధికారిగా మన్ననలందుకున్న బాబూరావు రాజకీయాల్లో సైతం తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించటం మనందరికీ సంతోషదాయ కమన్నారు. అనంతరం స్థానిక పి హెచ్ సి కి వెళ్ళి అక్కడి రోగులకు పాలు, రొట్టె పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లొడగల చంద్రరావు, లంక సూరిబాబు, వంగలపూడి రాము, దేవవరపు వెంకటేశ్వరరావు,నాగభూషణం, త్రిపర్ణ సత్య నారాయణ, ఆడారి ప్రసా ద్ , ధనిశెట్టి బుజ్జి, పన్నీరు బాబ్జి, నీలాపు చిరంజీవిరెడ్డి, పక్కుర్తి లోవ కుమార్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## టూరిజం అభివృద్ధి పేరట

## గిరిజనేతరులకు ప్రవేశం కల్పిస్తే ప్రజా ప్రతిఘటన : సిపియం

విశాఖపట్నంంట టూరిజం అభివృద్ధి పేరుతో ఏజెన్సీలో గిరిజనేతర పెత్తందారులు, దళారీలకు ప్రవేశించే అవకాశం కల్పించే చర్యలు చంద్రబాబు ప్రభుత్వం విరమించుకోవాలని సిపియం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

అరుకులో రూ. 110కోట్లు రూపాయలతో ఏకో టూరిజం అభివృద్ధి పేర ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి)తో గిరిజనేతర పెత్తందారులకు అవకాశం కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కనబడుతుందని సిపియం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ప్రకటనలో పేర్కొన్నారు. కావల్సిన వారి ప్రయోజనాల కోసం 5వ షెడ్యూల్డ్‌లోని పీసా, 1/70 చట్టాలను ఉల్లంఘిస్తే గిరిజనుల ప్రతిఘటనను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టకుండా దోపిడీదారులకు లాభాలు తెచ్చిపెట్టే విధానాలు అమలు చేయడం మానుకోవాలని హితవుపలికారు.

గిరిజనుల మనోభావాలు గౌరవించి బాక్సైట్ తవ్వకాలు నిలిపివేశామని ప్రకటించిన చంద్రబాబు నాయుడుకు చిత్తశుద్ధివుంటే బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి విడుదల చేసిన 97జివోను తక్షణమే రద్దు చేసి తమ నిజాయతీని నిరూపించుకోవాలన్నారు. ఏజెన్సీలోని ప్రకృతి సంపద, సహజ వనరులను కొల్లగొట్టే ప్రయత్నాలు చేస్తే ప్రజా పోరాటాలతో అడ్డుకుంటామన్నారు. 5లక్షల ఎకరాల్లో కాఫీ పండించాలని ఉచిత సలహా ఇచ్చిన చంద్రబాబు నెలల తరబడి కాఫీ ప్రోత్సాహక బకాయిలు చెల్లింపు విషయమై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు.

# డ్రైనేజీ పనులు వేగవంతం చేయండి

### అంతకాపల్లి సర్పంచ్ చొక్కాకుల గోవింద్



కాలువ పనులు పరిశీలిస్తున్న చొక్కాకుల గోవింద్

సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామంలో సుమారు 70 మీటర్ల పొడవున పాలు సెంటర్ వరకు 6 లక్షల నిధులతో డ్రైనేజి కాలువ పనులు వేగవంతం చేయండని కాలువ పనులను పరిశీలంచిన అనంతరం గురువారం విలేకర్ల కు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ చొక్కాకుల గోవింద్ మాట్లాడుతూ ఈ డ్రైనేజి పనులకు ఎన్ఆర్‌జిఎస్ 90 శాతం నిధులు, పంచాయితీ 10 శాతం నిధులతో నిర్మిస్తున్నామన్నారు. కాలువ పనులు పూర్తి అవడం వలన గ్రామం అంతా పరిశుభ్రంగా ఉంటుందన్నారు.

ఈ వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉంటోందని, ఆయన అన్నారు. గ్రామం శుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు.

గ్రామాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సబ్బవరపు ముత్యాల నాయుడు, సబ్బవరపు దొర, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం స్ఫూర్తికి తూట్లు..

## మంత్రి ఆదేశాలు బేఖాతర్



సింహాచలం : పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఎంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నా మధ్యాహ్న భోజన పథకం స్ఫూర్తికి తూట్లు కొంతమంది తూట్లు పొడుస్తున్నారు. మధ్యాన్నం భోజనంకు సంబందించిన బియ్యం మంచివి కాకపోవటంతో అన్నం బాగుండలేదని విద్యార్థులు పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు ఆ అన్నం కక్కలేక మింగలేక నరకయాతన అనుభవిస్తున్నారు. మరికొందరు వారు కోటాలో విడిపించుకున్న బియ్యం తో అన్నం వండి తెచ్చుకుని తింటున్నారని కొంతమంది విద్యార్థులు అంటున్నారు. ఇందుకు సంబందించి మధ్యాన్నం భోజన నిర్వాహకులను వివరాలను అడిగితె అధికారులు మాకు ఏ బియ్యం ఇస్తే అవే వండి పిల్లలకు పెడుతున్నాం అన్నారు. ఈ నెల 4వ తేదీన శ్రీనివాసరావుకు విద్యార్థులు మధ్యాన్నం భోజనం పై ఫిర్యాదు చేయటం అందుకు ఆయన అధికారులకు వారం రోజుల్లో తప్పులను సరిదిద్దుకోకుంటే చర్యలు తప్పవని సంబంధిత అధికారులకు, నిర్వాహకులకు హెచ్చరించటం జరిగింది. అయినా తీరు మారదాయే , అయినా మంత్రివర్యులు ఆయన ఆదేశాలను ఎంతవరకు ఏవిధంగా జరుగుతున్నాయి రివ్యూ చేస్తే బాగుంటుందని కొంతమంది స్థానిక తెదేపా నాయకులు అంటున్నారు. అయితే, మన దేశంలో మధ్యాహ్న భోజనం పథకాన్ని మొక్కుబడి తంతులాగా అమలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలేస్తున్నాయి. పిల్లలకు ఏవో నాలుగు మెతుకులు పెడితే చాలన్నట్టుగా మన ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. సగానికిపైగా స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండడానికి, నిల్వ చేయడానికి, వడ్డించడానికి అవసరమైన సదుపాయాలే కల్పించని దుస్థితి. మరోవైపు మధ్యాహ్న భోజనం వర్కర్లకు, నిర్వాహకులకు నెలనెలా జీతాలు చెల్లించకుండా మూడు నాలుగు నెలలకొకసారి బిల్లులు మంజూరు చేస్తుండడం ఈ పథకం నిర్వహణపైనే ప్రభావం చూపిస్తోంది. ఇప్పటికే గుర్తించిన లోపాలను సరిదిద్దాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా, ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది.

ప్రయివేట్ ఏజెన్సీలు లాభాపేక్షతో పనిచేస్తాయన్నది జగమెరిగిన సత్యం. దీంతో పిల్లలకు సరఫరా చేసే ఆహారంలో క్వాలిటీ పడిపోతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అదే జరిగితే పథకం స్ఫూర్తే దెబ్బతింటుంది.

## ముత్యమాంబ ఆలయంలో మహిళల కుంకుమ పూజలు



అమ్మవారి ఆలయంలో సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

సబ్బవరం : ముత్యమాంబ ఆలయంలో మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడం జరిగాయి. మేజర్ పంచాయితీలో భాగమైన పెదనాయుడుపాలెం గ్రామ శివారు కొత్తరోడ్డు దరి వెలసియున్న ముత్యమాంబ ఆలయంలో శ్రావణ మాసం మూడవ వారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీను పంతులు పర్యవేక్షణలో సామూహిక కుంకుమ పూజలు జరిగాయి. ఈ కుంకుమ పూజలలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. అమ్మవారికి సహస్ర నామాలతో కుంకుమార్చనలు జరిగాయి. పూజ అనంతరం మధ్యాహ్నం భక్తజనావళికి అన్న సంతర్పణ కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సవరసత సేవా ఫౌండేషన్ సభ్యులు పట్నాయక్, పళ్ల తాతారావు, రోమాల దేముడు, పళ్ల సన్యాసిరావు, ఆలయ కమిటీ వారు అత్యధికంగా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ లో 25తులాలాల బంగారం చోరీ



సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ పరిధి బాలాజీనగర్ లో సాయి బాలాజీ అపార్ట్మెంట్ లో చోరీ జరిగింది. వెస్ట్ ఏసిపి ఎల్ అర్జున్ ఇందుకు సంబందించిన వివరాలను తెలుపుతూ మొన్న అర్ధరాత్రి అపార్ట్మెంట్ లో ఓ ఇంటి తలుపు వెనుక వేసి ఉన్న తాళంను విరుగగొట్టి దొంగలు లోపలికి చొరబడ్డారని తెలిపారు. ఆ సమయంలో ఇంటి యజమానులు గాఢ నిద్రలో ఉండటాన్ని గమనించి చోరులు బీరువాతాళం తాళం విరగగొట్టి 25తులాల బంగారం, రూ.25,000/- వేల నగదు అపహరించినట్లు ఆయన తెలిపారు. చోరీ కేసు నమోదు చేసుకుని క్లూస్ టీంతో పాటు గోపాలపట్నం పోలీసులు కేసును వెస్ట్ క్రైమ్ సిఐ సూర్యనారాయణ, గోపాపపట్నం లా అండ్ ఆర్డర్ సిఐ వైకుంతరావు బృందం, క్రైమ్ ఎస్ ఐ గోపి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెస్ట్ ఏసిపి ఎల్ అర్జున్ తెలిపారు.

## ఈ నెల 20న భువనేశ్వరి అమ్మవారికి రామఫలం పత్రితో అధివాసం



విశాఖపట్నం : సబ్బవరం మండలం ఆరిపాక పంచాయితీ, యాతపాలెంలో గల శ్రీ భువనేశ్వరి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన 84వ ఆదివాస మహోత్సవాన్ని రామఫలం పత్రితో నిర్వహించనున్నట్లు శ్రీ భువనేశ్వరీ దేవీ సంస్థాన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఓంకార రుషి తెలిపారు. 20వ తేదీ ఆదివారం చతుర్ధశి తిథి పుష్యమీ నక్ష:అత శుభ పాస్పార్క యోగం, పుష్కర యోగం శుభలగ్నమున, అభిజిత్ లగ్నమున అమ్మవారి దివ్య శిలా విగ్రహానికి రామఫల పత్రితో యథాతథంగా మంగళ స్నానాలు, తదితర కార్యక్రమాలకు దివ్య అలంకరణ, అర్చనాది కార్యక్రమాలతోపాటు రామఫల పత్రితో ఆదివాస మహోత్సవంను నిర్వహిస్తామని తెలిపారు. ఈ రామఫలంను శ్రీరాముడు అరణ్యవాసం చేసేటప్పుడు రామఫలం భుజించారని, రామఫలం పత్రితో అమ్మవారికి సేవ చేస్తే అన్ని ఫలితాలు, సుఖాలు పొందవచ్చన్నారు. రామఫలం భుజించిన వారికి శరీరానికి వేసవి తాపం నుండి విముక్తి కలుగుతుందన్నారు. అంతేకాకుండా రక్తదోషాలు పోతాయని వివరించారు.

ఇది తినడం వల్ల అలుపు తీరుతుందని వివరించారు. ఇది 84వ ఆదివాసమని పేర్కొన్నారు. భక్తులు అమ్మవారికి పంచామృతాలు, చీర, కుంకుమ తెచ్చుకొని అమ్మవారికి సమర్పించి అమ్మ కృపకు పాత్రులు కాగలరని వివరించారు.

## ప్రమాదరహిత కర్మాగారంగా విశాఖ స్టీల్‌ప్లాంట్

గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదరహిత కర్మాగారంగా తీర్చిదిద్దేందుకు భద్రతా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ నెల 8వ తేదీనుంచి 11తేదీ వరకు జూనియర్,సీనియర్ లెవెల్ ఎగ్జిక్యూటివ్స్ కోసం రెండు బ్యాచ్‌లుగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమంను నిర్వహించింది. దేశంలోని ప్రధాన భద్రతా సంస్థ అయిన నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ముంబాయి సహకారంతో స్టీల్ ప్లాంట్ భద్రతా ఇంజనీరింగ్ విభాగం ఆద్వర్యంలో 'ప్రోసెస్ సేఫ్టీ మేనేజ్మెంట్ ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాంట్ కార్యనిర్వాహక డైరెక్టర్(వర్క్స్) ఇ.డి (ఇన్‌చార్జ్) ఓ.రమణి పాల్గొనే వారిని ఉద్దేశించి మాట్లాడుతూ జీరో ప్రమాదాలు సాధించడానికి అన్ని విధాలుగా పక్కా ప్రణాళికతో కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనఉందని నొక్కిచెప్పారు. నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ప్రతినిదిలు అశోక్ ఆనంద్ రైచూర్, ఎస్.సి.చక్రవర్తి స్టీల్ ప్లాంట్ అనుసరిస్తున్న భద్రతా ప్రమాణాలను ప్రశంసించారు. అధికారులు ఎన్.వి.కె.రాజు, కె.విద్యాసాగర్, యం.ఎస్.వి కృష్ణయ్యలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంస్థలోని పలు కార్యనిర్వాహకులు తదితరులు హాజరయ్యారు.

## ఇగ్నో ప్రవేశాలకు ఆగస్టు 18 వరకు గడువు పొడిగింపు

విశాఖపట్నం: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం పి.జి., డిగ్రీ, డిప్లమో సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశానికి గడువు తేదీని ఈ నెల 18వ తేదీ వరకు పడిగించినట్లు ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ రాజారావు ఒక ప్రకనటలో తెలిపారు. రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు యానాంలో నివసించే అభ్యర్థులనుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. ఎం.కాం., ఎం.ఎస్.,డబ్ల్యుతో పాటు ఇతర పిజి కోర్సు, డిప్లమా, పీజీ డిప్లమా కోసం ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఇతర సమాచారం కోసం ఉషోదయ జంక్షన్, ఇగ్నో ప్రాంతీయ కార్యాలయంలో గాని 0891-2511200/300/400, 8499084428 నెంబర్లను సంప్రదించగలరని రాజారావు తెలియజేశారు.

## సింహాద్రిపై ఘనంగా సామూహిక వరలక్ష్మీవ్రతాలు



సింహాచలం : సింహగిరిపై నృసింహ మండపంలో 3వ శుక్రవారం సాముహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఈసాము హిక వ్రతంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తిశ్రద్ధలతో అత్యంత వేడుకగా వరలక్ష్మీవ్రతాన్ని సింహాద్రిపై జరుపుకున్నారు. వరలక్ష్మి వ్రతాన్ని జరపటం ద్వారా పసుపుకుంకుమలు చిరకాలంగా ఉంటాయని, సకల సంపదలు కలుగుతాయని, సంతానప్రాప్తి కలుగుతుందని మహిళల ప్రగాఢ విశ్వాసం. దేవాదాయ ధర్మాదయా శాఖ ఆదేశాల మేరకు సింహాద్రిపై సాముహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించటం జరుతుందన్నారు అని కార్యనిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ తెలిపారు. సాముహిక వరలక్ష్మీవ్రతలలో పాల్గోన దలచిన ముత్తైదువులకు పసుపు, కుంకుమ, కొబ్బరి కాయ, అరటిపళ్ళు ,విడిపూలు, దీపారాధన కు కావలసిన నునె,వత్తులు దేవస్థానం వారు ఉచితముగా ఏర్పాటు చేసిందన్నారు . పూజ(వ్రతం) అనంతరం రవిక, గాజులు, ప్రసాదములు అర్చకస్వాములు ముత్తైదువులకు అందజేశారు . కార్యనిర్వాహణాధికారి ఆదేశాల మేరకు అధికారులు వ్రతంలో పాల్గొనన మహిళలకు వరహలక్ష్మీనృసింహ స్వామివారి దర్శనంను ఉచితంగా కల్పించారు. సాముహిక వ్రతంలో పాల్గొన్న మహిళలకు కొండపైకి , కొండక్రిందకు ఉచితముగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేసారు .సాముహిక వరలక్ష్మీవ్రతలలో పాల్గోన దలచిన ముత్తైదువులు తమతోపాటు కలశ చెంబు (రాగి/ఇత్తడి/స్టీల్), దీపారాధనకు కుందె, ఓ పళ్ళెం వెంట తెచ్చుకున్నారు . కార్యనిర్వహణా ధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ మాట్లాడుతూ సాముహిక వరలక్ష్మీవ్రతం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో మాట్లాడుతూ భారతీయ ధార్మిక జీవనం అనుసరణీయమని, సమష్టి జీవన విధానానికి మన పండుగలు నిదర్శనమని పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి జీవన నైపుణ్యాలు ఎంతో అవసరం



సింధియా: నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి జీవన నైపుణ్యాలు ఎంతో అవసరమని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శుక్రవారం నైపుణ్యాల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రేమ పాల్గొని మాట్లాడుతూ ప్రోగ్రాం అధికారులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను వలంటీర్లకు నేర్పాలని, ఉన్నత వ్యక్తిత్వంగల వారుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జీవన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ పొందిన అధికారులు వై.జెస్సీ ప్రేమకుమారి, ఎ.ఆదిలక్ష్మిలను ప్రిన్సిపల్ ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ శిక్షణా శిభిరంలో ఆత్మపరిశీలన, ఒత్తిడి తట్టుకునే విధానాలు, నిర్ణయికరణ, సమస్యలు పరిష్కరించే నైపుణ్యాలు తదితర అంశాలపై లోతుగా చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అధికారులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకారు ఇంటర్వ్యూలు

అనంతగిరిః మండలంలో కాశీపట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిధిలో లొంగు ప్రతి నేల్లపాలెం రైతులకు ఋణములు సుమారు 50 మంది గిరిజనరైతులకు రెన్యువల్సు చేసామని అలాగే మిగతా రైతులు కూడా ఋణములు బ్యాంకు పనిచేసిన దినములలో వచ్చి రెన్యువల్సు చేసుకోవాలని అలాగే గిరిజనులకు ట్రైకారు ఋణములు వెనుకబడిన తరగతి వారికి షెడ్యూల్డు కులములవారికి 17వ తేదీ న కాశీపట్నం బ్యాంకు పరధిలోనివారకి ఇంటర్వ్యూ జరుగుతుందని ఋణములు కొరకు ధరఖాస్తు చేసుకున్నవారు ఒరిజనల్ సర్టిఫికేట్లు తో హాజరుకాగలరని కాశీపట్నం బ్యాంకు మేనేజరు శ్యాంకుమార్ అనంతగిరి మండలపరిషత్ అధ్యక్షులు రమేష్ రామన్ తెలిపారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

### ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు

పరవాడ : మండలములో విద్యార్థులుపై ప్రత్యేక శ్రద్ద కనబరచాలని పరవాడ ఎమ్.పి.పి. మాసవరపు అప్పలనాయుడు అన్నారు.

శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యలయంలో పరవాడ మండల ప్రధానోపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా అయన పాల్గోని మాట్లడుతూ తొమ్మిది , పదవ తరగతి విద్యర్ధిలు పై ప్రత్యేక శ్రద్ద చుపాలి అని పదివ తరగతి విద్యర్ధిలు అందరూ పరిక్ష పలితాలలో పదికి పది శాతం సాదించే విదింగా మాష్టర్లు అందరు విద్యర్డులు పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ .ఇ.ఒ. సునీత, ప్రదానోపాద్యాలు పోల్గోన్నారు.

## కాలుష్య రహితానికి కృషి చేయాలి



ప్రకృతి పర్యావరణాన్ని రక్షించాలని మట్టి వినాయకుడి ప్రతిమలను పూజించాలని, సూచిస్తూ స్వాతి ప్రమోటర్స్ అధినేత కృష్ణారెడ్డి 35 వేల మట్టి ప్రతిమలను పంపిణీకి సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పీవీ రెడ్డి, గోదావరి రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## షరతులతో కూడిన పట్టాలను రద్దు చేయాలి

గాజువాక: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో 301 ద్వారా హౌస్ కమిటీ లోని అర్హులకు ఇచ్చిన పట్టాలలో ఉన్న షరతులను తక్షణమే రద్దు చేయాలని గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం బి.సి.రోడ్డులోనున్న ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గాజువాక హౌస్ కమిటీలోని సమస్యను పరిష్కరించి అర్హులకు పట్టాలిచ్చామని గొప్పలు చెప్పు కుంటున్న స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెల్లని పట్టాలిచ్చి అర్హులకు కుచ్చిటోపి పెట్టారని విమర్శించారు. దీనిపై ఈ నెల 14తేదీన స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద వైకాపా ఆద్వర్యంలో మహాధర్నాను నిర్వహిస్తున్నామని, దీనికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హౌస్ కమిటీలో ఉన్న అర్హులకు గతంలో ఎటువంటి షరతులు లేని పట్టాలిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు మర్డపూడి పరదేశి, ఎన్నేటిరమణ, చిత్రాడ రమణ, కాకి నిర్మలరెడ్డి, కటికల కల్పన, రోజారాణి, గంగబాబు, డి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## మనమంతా శత్రువులం కాదు

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు రాజ్యసభ చైర్మన్ హోదాలో తొలిసారి రాజ్యసభనుద్దేశించి శుక్రవారం మాట్లాడారు. మనమంతా శత్రువులం కాదని, రాజకీయ ప్రత్యర్థులం మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ మాటలను తాను మనసారా చెబుతున్నానన్నారు. ఎంపీలంతా చర్చలు జరిపి ఉత్తమమైన ఫలితాలు సాధించాలన్నారు. చట్టసభలను నంబర్ గేమ్‌గా మార్చకూడదన్నారు. ప్రజల తీర్పును గౌరవించాలన్నారు. తన రాజకీయ జీవితంలో ఎక్కువ కాలం ప్రతిపక్షంలోనే గడిచిందన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మనమంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఉత్తమ భారతదేశమే అన్ని పార్టీల లక్ష్యం కావాలని తెలిపారు. దేశ వ్యవహారాల పట్ల యువత ఆసక్తి చూపుతున్నారన్నారు. మన దేశం ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామిక దేశమని తెలిపారు.

విజయభాను

## సంపాదకీయం

## ప్రాంతీయ స్పృహ

బీజేపీ ఇంకా వాఘేలా, నితీశ్ వంటి నాయకులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడవలసి వస్తున్నది. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా దీర్ఘకాలం దేశాన్ని పాలించడం ఇక ముందు ఏ జాతీయ పక్షానికి సులభం కాదు. కాంగ్రెస్ బలహీనపడితే ఆ శూన్యాన్ని ప్రాంతీయపక్షాలు భర్తీ చేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలు తమ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తాయి. ప్రాంతీయ స్పృహను సరైన కోణంలో అర్థం చేసుకోవాలే తప్ప, జాతీయ సమైక్యతకు వ్యతిరేకమైనదిగా ముద్ర వేయకూడదు. భవిష్యత్తులో ప్రాంతీయ అస్తిత్వ భావనలు ఇంకా బలంగా వినబడవచ్చు. ఈ భిన్నస్వరాలను ఎంతగా ఆస్వాదిస్తే, జాతీయ సమైక్యత అంతగా బలపడుతుంది. సార్వత్రిక ఎన్నికలు ఇంకా రెండేండ్లు కూడా లేకపోవడంతో, వివిధ రాష్ట్రాలలో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. బీహార్‌లో రాతోరాత్ యూపీఏ ప్రభుత్వం కూలిపోయి తెల్లారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డది. గుజరాత్‌లో పటీదార్ల ఆందోళన మొదలుకొని అనేక కారణాలు బీజేపీ వ్యతిరేక పరిస్థితిని సృష్టించడంతో కాంగ్రెస్ లాభపడుతుందనే అభిప్రాయం ఉండేది. కానీ కాంగ్రెస్ పార్టీకి శంకర్ సింగ్ వాఘేలా రాజీనామా చేసి కొత్త పార్టీ పెట్టుకున్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు కాంగ్రెస్‌కు మళ్ళకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గుజరాత్‌లో బీజేపీ తెరచాటు రాజకీయం ఎంత జోరుగా నడుస్తున్నదో రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా వెల్లడైంది. యూపీ, బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలలో బీజేపీ బలంగా ఉన్నది కనుక పావులు కదుపడం, ఆట కట్టడం తేలిక. కానీ అదే ఆట హిందీయేతర రాష్ట్రాలలో చెల్లుబాటవుతుందా అనేది సందేహమే. ప్రత్యేకించి దక్షిణాదిన అడుగు పెట్టడం, నిలదొక్కుకోవడం అంత సులభం కాదని తమిళనాడు పరిణామాలు గమనిస్తే అర్థమవుతుంది. జయలలిత మరణం తరువాత, అక్కడి రాజకీయాలను ప్రభావితం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నది. కానీ బహిరంగంగా బయట పడటానికి సాహసించడం లేదు. ఏదో ఒక తమిళ రాజకీయపక్షాన్ని ముందు పెట్టుకొని మాత్రమే వ్యవహరిస్తున్నది. బీజేపీ రజనీకాంత్‌ను చేర్చుకొని కొన్ని చిన్నాచితక పార్టీలను కూడ గట్టి పోటీ లో నిలుస్తుందనే ఊహాగానాలు వినిపించాయి. కానీ ఈ ప్రయోగం విజయవంతం అవుతుందనే ధీమా బీజేపీలో, రజనీకాంత్‌లో కనిపించడం లేదు. డీఎంకేకు సన్నిహితంగా వ్యవహరిస్తున్న మరో సూపర్‌స్టార్ కమల్ హాసన్ ఇప్పట్లో ఏ నటుడూ (తానూ, రజనీకాంత్) రాజకీయాల్లో ప్రవేశించడానికి తగిన పరిస్థితులు లేవని తేల్చి చెప్పారు. తమిళనాడులో 1967 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం దేశ రాజకీయాలలో చరిత్రాత్మక ఘటనగా చెప్పుకోవచ్చు. ఐదు దశాబ్దాల తరువాత జాతీయ రాజకీయపక్షాలకు ఉన్న పరిమితులు, ప్రాంతీయ పార్టీలకున్న అనుకూలత మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి. తమిళ ప్రజల ముందుకు ఇప్పటికీ బీజేపీ ధైర్యంగా వెళ్ళలేకపోతున్నది. భారతీయ సమాజం ఏకశిలా స్వరూపం అనే మౌలిక భావనతో బీజేపీ ముందు కుపోతే, బహుళత్వ సమాజం నుంచి సవాళ్ళు ఎదురవుతయి. ఇప్పుడు కర్ణాటక లో ఇదే పరిస్థితి ఏర్పడ్డది. వచ్చే ఏడాదిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని, తమ గెలుపు ఖాయమని బీజేపీ ఇప్పటివరకు భావించింది. కర్ణాటక జనాభాలో 20 శాతానికి పైగా ఉన్న లింగాయతులు బీజేపీ వైపు ఉండటం ఆ పార్టీ పెద్దల ఆత్మవిశ్వాసానికి కారణం. కానీ హటాత్తుగా కర్ణాటక రాజకీయ చిత్రం మారిపోయింది. లింగాయతులు తమను హిందువుల్లో భాగంగా కాకుండా, ప్రత్యేక మతంగా గుర్తించాలని కోరుతున్నారు. 12వ శతాబ్దంలో బసవేశ్వరుడు కుల వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకం గా ఉద్యమించిన నేపథ్యంలో ఆయనను అనుసరించిన వారే లింగాయతులు. వైదిక మత శాఖలలో ఒకటైన వీర శైవానికి తమకు సంబంధం లేదని వీరు అంటున్నారు. సిక్కు, జైనం మాదిరిగా వైదిక విశ్వాసాలకు తమ మతం భిన్నమైనదని లింగాయత పీఠాధిపతులు అంటున్నారు. ఇటీవల బీదర్‌లో జరిపిన లింగాయత మహాసభకు రెండు లక్షల మంది హాజరయ్యారు. వీరి డిమాండ్లను కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంటున్నారు. దీనివల్ల లింగాయతుల మద్దతుపై ఆశ పెట్టుకున్న బీజేపీ ఇరుకున పడ్డది. భారతీయ సమాజంలో భిన్నత్వం ఎక్కువ కనుక ఉదారవాద స్వభావం కలిగి ఉంటుంది. లౌకిక ప్రజాస్వామ్య భావజాలం కూడా పాతుకుపోయి ఉన్నది. కాంగ్రెస్ పార్టీ ఉదారవాద ప్రజాస్వామిక స్వభావం కలిగి ఉండటం వల్లనే ఇం తకాలం నిలబడగలిగింది. సంక్షేమ పథకాలు, స్వావలంబన విధానాలు ఆ పార్టీ ఆర్థిక దృక్పథాన్ని ఇచ్చాయి.

# కుంబ్లేకు మాజీ కెప్టెన్ మద్దతు



న్యూఢిల్లీ: ఇటీవల భారత క్రికెట్ ప్రధాన కోచ్ పదవి నుంచి వైదొలిగిన అనిల్ కుంబ్లేకు భారత మాజీ కెప్టెన్ మొహ్మద్ అజహరుద్దీన్ మద్దతుగా నిలిచాడు. భారత క్రికెట్ జట్టు కోచ్ పదవికి గుడ్ బై చెప్పి కుంబ్లే సరైన నిర్ణయం తీసుకున్నాడని అజహర్ అభిప్రాయపడ్డాడు. ఈ పదవి నుంచి కుంబ్లే అర్థాంతరంగా వైదొలగడానికి అతను ఆత్మభిమానాన్ని చంపుకుని పని చేయడం ఇష్టలేకపోవడమే ప్రధాన కారణం కావొచ్చన్నాడు. ఇక్కడ కెప్టెన్ విరాట్ కోహ్లి, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ) వైఖరిని పరోక్షంగా అజహర్ తప్పు బట్టాడు. 'అనిల్ కుంబ్లే ఆత్మాభిమానం చంపుకోకుండా పదవి నుంచి వైదొలిగాడు. కుంబ్లే అలా తప్పుకోవడం నాకు చాలా బాధ కలిగించింది. ఉన్నతమైన వ్యక్తిత్వం కల్గిన అతనికి ఈ విధంగా జరిగి ఉండకూడదు. కుంబ్లేది ఎవరినీ ఇబ్బంది పెట్టే మనస్తత్వం కాదు. బహుశా.. ఆత్మాభిమానం వదులుకోవడం కంటే కోచ్ బాధ్యతల నుంచి తప్పుకోవడమే మంచిదని కుంబ్లే భావించి ఉంటాడు. ఏది ఏమైనా కుంబ్లే తీసుకున్న నిర్ణయం సరైనదే'అని అజహరుద్దీన్ పేర్కొన్నాడు.

# 18 కోట్ల మంది వీక్షించారు..!



లండన్: ఇటీవల ఇంగ్లండ్ లో ముగిసిన మహిళల ప్రపంచకప్‌కు రికార్డు స్థాయిలో ఆదరణ లభించింది. ప్రపంచవ్యాప్తంగా 18 కోట్ల మంది ఈ టోర్నీని తిలకించినట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) వెల్లడించింది. 2013 వన్డే ప్రపంచకప్‌తో పోలిస్తే ఈ మెగా టోర్నీని వీక్షించిన సమయంలో 300 శాతం పెరిగినట్లు ఐసీసీ పేర్కొంది. అదే సమయంలో భారత్ , దక్షిణాఫ్రికాల్లో అత్యధిక మంది ప్రేక్షకులు మ్యాచ్ లను వీక్షించినట్లు స్పష్టం చేసింది.

భారత్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా 15.6 కోట్ల మంది మహిళల ప్రసారాలను వీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎనిమిది కోట్ల మంది చూడగా, ఒక్క ఫైనల్ పోరును 12.6 కోట్ల మంది వీక్షించారు. భారత జట్టు ఫైనల్ కు చేరడంతో భారత్ లో వీక్షణ సమయం 500 శాతం పెరిగింది. దీనిపై ఐసీసీ సీఈవో డేవిడ్ రిచర్డ్ సన్ హర్షం వ్యక్తం చేశారు. 'మహిళల క్రికెట్ ను ముందుకు తీసుకెళ్లడానిక ఇదే తగిన సమయం. ఈ మెగా టోర్నీతో మహిళల క్రికెట్ ఆదరణ పెరిగింది. దానికి నిదర్శనం ఈ లెక్కలే'అని ఆయన పేర్కొన్నారు.

# ఉబర్ మాజీ సీఈవో కలానిక్‌కు కొత్త కష్టాలు



శాన్‌ఫ్రాన్సిస్కో : రైడ్-హైలింగ్ సంస్థ ఉబర్‌ను స్థాపించి, దానికి ప్రపంచవ్యాప్తంగా ఓ గుర్తింపంటూ తీసుకొచ్చిన ఆ కంపెనీ మాజీ సీఈవో ట్రావిస్ కలానిక్‌ను కొత్త కష్టాలు ఎదురవుతున్నాయి. సమస్యల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న కంపెనీని, వాటి నుంచి బయట పడేసేందుకు ఇన్వెస్టర్ల ఒత్తిడితో సీఈవో పదవి నుంచి తప్పుకున్న ఈయనపై తాజాగా మోసపూరిత దావా నమోదైంది. ఉబర్ అతిపెద్ద ఇన్వెస్టర్లలో ఒకటైన బెంచ్‌మార్క్ వెంచర్ కలానిక్‌పై యుద్ధానికి దిగింది. మోసం, ఇతర అతిక్రమణల పేరుతో ఆయన్ను ఉబర్ బోర్డు నుంచి కూడా తొలిగించేందుకు సిద్ధమైంది. సిలికాన్ వ్యాలీ వెంచర్ క్యాపిల్ సంస్థ అయిన బెంచ్‌మార్క్, గురువారం డెలావేర్ ఛాన్జరీ కోర్టులో కలానిక్‌పై ఫిర్యాదు నమోదుచేసింది. ఈ ఫిర్యాదులో ఉబర్ మాజీ ఎగ్జిక్యూటివ్ మోసానికి పాల్పడినట్టు, విశ్వసనీయతకు, కాంట్రాక్ట్‌కు తూట్లుపొడిచినట్టు ఆరోపించింది. అంతేకాక 2016లో పలు బోర్డు సీట్లను కలానిక్ ఎలా తన ఆధీనంలోకి తెచ్చుకున్నారో వివరించింది.

ఉబర్ బోర్డులో కలానిక్‌కు స్థానం ఉండటం అక్రమమని, చెల్లనిదిగా బెంచ్‌మార్క్ క్యాపిటల్ తన ఫిర్యాదులోనే పేర్కొంది. ఉబర్ సీఈవోగా కలానిక్ బాధ్యతలు వహించేటప్పుడు పలు స్కాండల్స్ బయటికి వచ్చాయి. దీంతో బలవంతంగా ఆయన్ను సీఈవో పదవి నుంచి తప్పించారు. ప్రస్తుతం కొత్త సీఈవోగా వెతుకుతున్నట్టు రెండు రోజుల క్రితమే ఆ కంపెనీ సహవ్యవస్థాపకుడు గారెట్ క్యాంప్ చెప్పారు. అంతేకాక ఉబర్ సీఈవో పదవిలోకి ఇక ట్రావిస్ కలానిక్ రారని కూడా వెల్లడించారు. ఇదే విషయాన్ని బెంచ్‌మార్క్ క్యాపిటల్ కూడా ప్రకటించింది. తాజాగా బోర్డు సభ్యుడిగా కూడా ట్రావిస్ కలానిక్‌ను దించేయడానికి బెంచ్‌మార్క్ క్యాపిటల్ ప్రయత్నాలు ప్రారంభించింది.

అయితే ఈ దావాలో ఉన్న ప్రతీ అంశం నిరాధారమేనని, తప్పు అని కలానిక్ అధికార ప్రతినిధి చెప్పారు. కలానిక్ సీఈవోగా లేకపోయినా షాడో లీడర్‌గా కొనసాగాలని ఇతరులు కోరుకుంటున్నట్టు తెలిసింది. ఈ దావా సిలికాన్ వ్యాలీలో ఉన్న స్టార్టప్‌ల గవర్నెన్స్ సమస్యలను ఎత్తిచూపుతోందని విశ్లేషకులంటున్నారు. ఇటీవల స్టార్టప్ వ్యవస్థాపకులే తమ కంపెనీల్లో ఎక్కువ అధికారాలు పొందుతున్నారు. ఇన్వెస్టర్ల కంటే కూడా ఎక్కువగా, అన్ని ఓటింగ్ రైట్స్‌ను తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. 36 మంది మృతి

బీజింగ్: చైనాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ ప్యాసింజర్ బస్సు హైవే గోడను ఢీకొట్టడంతో సుమారు 36 మంది మ ృతి చెందగా 13 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన గత రాత్రి నార్త్‌వెస్ట్ చైనా శాంక్సి ప్రావిన్స్‌లోని గ్జియాన్ హంజోంగ్ హైవేపై జరిగింది.

ఈ బస్సు చెంగ్డూ పట్టణం నుంచి హెనాన్ ప్రావిన్స్‌లోని లుయాంగ్‌కు బయలు దేరిందని, క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించనట్లు స్థానిక మీడియా పేర్కొంది.

## కవి సమయం

## గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

## పంచాంగం

మాసం : శ్రావణ : పంచమి రా. 9.34 ఉత్తరాభాద్ర ఉ. 6.09
రేవతి రా.తె. 5.33 వ.సా. 5.51ల 7.24

శనివారం
12-08-2017

**మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

**వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

**మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

**కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

**తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

**వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

**ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్ధుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

**మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

**కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

**మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# అక్షింతల పరమార్థం తెలుసుకుందాం...

## సంకీర్తన



### చంద్రుడికి ప్రీతిపాత్రం

నవగ్రహాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో ధాన్యాన్ని దానవస్తువుగా పేర్కొంటారు. ఆ రకంగా నవగ్రహాలలో చంద్రుడికి ప్రీతి కరమైన దానవస్తువు బియ్యం. జ్యోతిషశాస్త్రం ప్రకారం చంద్రుడు మనస్సుకు అధినాయకుడు. మనిషి మనసు, బుద్ధి, గుణము, తల్లి, వ్యసనము ఇత్యాదులన్నీ చంద్ర కారకాలే అని అన్నారు పెద్దలు. అందుకే మనిషిపై చంద్రుడి ప్రభావం ఎక్కువగా ఉం టుంది. ఆ చంద్రుడికి సంకేతమైన బియ్యం కూడా మనిషి మనస్సుపై ప్రభావం చూపుతుంది. మనోధర్మాన్ని నియంత్రిస్తాయి.

### దీవెన పరమార్థం

శాస్త్రీయంగా చూస్తే, మనిషి దేహం ఓ విద్యుత్ కేంద్రం. విద్యుత్ సరఫరాల్లో హెచ్చుతగ్గులు సాధారణం. ఈ వ్యత్యాసాలు మనిషి మనస్సు మీద, ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపుతాయి. మనుషుల్లో తమో, రజో, సాత్త్వికాలనే త్రిగుణాలకూ కారకము. పెద్దలు వధూవరులపై అక్షతలు చల్లి ఆశీర్వదించే సమయంలో, దేహం లోని విద్యుత్తులో కొంత బాగం ఈ అక్షతలను తాకు తాయి. ఆశీస్సులు ఇచ్చే వాళ్ల నుంచి, పుచ్చుకొనే వాళ్ల కొంత విద్యుత్ బదిలీ అవుతుంది.

ఈ కారణంగా అక్షతల ద్వారా పెద్దలలో ఉండే సాత్విక గుణం పిన్నలకు లభిస్తుందనేది మన నమ్మకం.

పెద్దలు, విద్వాంసులు, గురువులు, తల్లి దండ్రులు, అత్తమామలు వివాహ సమయంలో, శుభకార్యాలలో మనకు అక్షతలు వేసి శిరస్సును తాకి ఆశీర్వదించడంలోని ఆంతర్యం, పర మార్థం ఇదే!

### జీవుడికి సంకేతం

మరో సిద్ధాంతం ప్రకారం చూస్తే మనిషి దేహంలో విద్యుత్ కేంద్రాలు ఇరవై నాలుగు ఉంటాయట. వాటిలో ప్రధానమైనది శిరస్సు. ఇది విద్యుదుత్పత్తి కేంద్రమే కాదు. విద్యుత్ ప్రసార కేంద్రం కూడా. తలపై అక్షింతలు వేయడం ద్వారా వాటిలోని విద్యుత్‌ను గ్రహించి దేహానికి ప్రసారం చేస్తుంది శిరస్సు.అది సరే కాని! అక్షతలుగా ఉపయోగించే బియ్యానికి పసుపు కుంకుమలు కలపడం ఎందుకు? ఆయుర్వేదం ప్రకారం, చర్మ సంబంధ రోగాల్ని అడ్డుకునే శక్తి పసుపుకు ఉంది. పసుపు నుంచి తయార య్యే కుంకుమకూ ఈ శక్తి ఉంది. అక్షతలు వేసే వారికి ఎలాంటి రోగ సమస్యలున్నా, పుచ్చు కొనే వాళ్ళకి అవి సోకకుండా ఈ పసుపు కుంకుమలు నివారిస్తాయట. అంతేకాక పసుపు కుంకు మలు శుభానికి సంకేతాలు కూడా. ఆధ్యాత్మికంగా చెప్పాలంటే జీవుడికి సంకేతం బియ్యం.

### భగవద్గీతలో ప్రస్తావన

అన్నాద్భవన్తి భూతాని అని మూడవ అధ్యాయంలో శ్రీకృష్ణ పరమాత్ముడు చెప్పాడు. జీవులు అన్నం చేత పుడతారట. ఈ అన్నం తయారీకి మనం ఉపయోగించే ధాన్యం బియ్యం. భగవం తునిపై అక్షతలు వేసి నమస్కరించడం అంటే, జీవుడు ఈ అన్నంలో పుట్టీ, తిరిగి ఈ జీవుడిని భగవంతుడిలోకి చేర్చడమే. అక్షతలలో ఇంతటి పరమార్థం గోచరిస్తుంది.తెలుగులో ఈ అక్షతలని తలంబ్రాలు లేదా తలబ్రాలు అని కూడా అంటారు. తలను:తల యందు పోయబడే, ప్రాలు:బియ్యం అని అర్థం.

### ధాన్యలక్ష్మికి ఆహ్వానం

పూర్వం వధువు ధాన్యలక్ష్మిగా చెప్పబడింది. ఈ తలంబ్రాల కార్యక్రమంలో బియ్యానికి ఒక ప్రత్యేకత ఉంది. ఓ వధువా! నీవు మా ఇంటికి వచ్చాక, మన ఇంట ధాన్యం ఇలా కుప్పతెప్పలుగా విరివిగా ఉండి, మన జీవనానికి ఆధారభూతమైన ధాన్యంతో మనం నిత్య సంపదల వాళ్ళమై తులతూగుతూ ఉండాలి అనే భావానికి అనుగుణంగా ఈ తలంబ్రాల కార్యక్రమం సాగుతుంది.

### వివాహకర్మ పరమార్థం

వరుడు, వధువు శిరస్సులపై తలంబ్రాలు పోసుకొనే దానికి ముందు, వరుడు ముందుగా వధువు చేతిని దర్భతో తుడిచి, దోసిలిలో రెండు మార్లుగా బియ్యాన్ని వేసి, ఆ మీదట పాలని కొద్దిగా చల్లి తలంబ్రాలకి సిద్ధం చేస్తాడు. తలంబ్రాలు వేసాక వధువు ఇలా చెయ్యాలని ఒక పద్ధతి చెబుతుంది. ఈ కాలంలో పురోహితులే చేయించి పోయిస్తున్నారు.ఈ కన్య వంశాన్ని తరింప జేయుగాక పుణ్యం వృద్ధి చెందుగాక.

-- సశేషం --

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# కరువు ప్రాంతంగా ప్రకటించండి

లక్కవరపుకోట: ఖరీఫ్ కాలం ముగుస్తుంది వర్షాలు లేవు పంటలు లేవు వెంటనే ప్రభుత్వం తమ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని స్థానిక మండల ప్రజా ప్రతినిధులు డిమాండు చేశారు. ఈ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎమ్పిపి కె.వి.రమణమూర్తి అధ్య క్షతన శుక్రవారం ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో ఎమ్పిపి ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటించాలని తీర్మాణం చేయగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. మండలంలో పాలన మెరుగుపరచడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ఈనెల 16వ తేదీ నుంచి నెలరోజుల పాటు పల్లెబాట పట్టడం జరుగుతుందని జెడ్పిఆర్ సభ్యులు కె. ఈశ్వరరావు సమావేశంలో చేప్పారు. జిమ్మదేవిపేట ఉపసర్పంచ్ కె. ఈశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలనతో పాటు అంకిత భావంతో పని చేస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన మెరుగుపడుతుందని సమావేశంలో విద్యాశాఖ రంగం చర్చకు వచ్చినప్పుడు మాట్లాడుతూ చెప్పారు. విద్య విషయమై ప్రజా ప్రతినిధులు ఎవరైనా తమరు పిర్యాదులు, సూచనలు, సలహాలు అందచేస్తే తమ వంతుగా దిద్దుబాటు చర్యలు చేపడతామని ఎమ్ఇఒ కూర్మారావు సమాధానమిస్తూ చెప్పారు. ఐసిడిఎస్ వెలుగు సిబ్బంది సర్పంచ్‌లకు, ఎమ్పిటిసి సభ్యులకు తమ కార్యక్రమాలపై ఏ విధమైన సమాచారం ఇవ్వడం లేదని కొట్లాడ ఎమ్పిటిసి కె. రాముడు, జిమ్మాదేవిపేట ఉపసర్పంచ్ కె. ఈశ్వరరావు సమావేశంలో పేర్కొన్నారు. ఈ విషయం ఎమ్పిపి, జెడ్పిటిసి మాట్లాడుతూ గత రెండు సమావేశాలుగా 1సిడిఎస్ వారికి సమాచారం ఆడుతున్నవారి నుంచి సరైన స్పందన లేదన్నారు. అలాగే వారి పనితీరు బాగోలేదన్నారు. ఈ పద్ధతిని ఇకనైనా మార్చుకోవాలన్నారు. 1కెపి సిబ్బంది గ్రామాలకు వెళ్ళినపుడు సర్పంచ్‌లను, ఎమ్పిటిసి సభ్యులను కలుపుకుపోవలన్నారు. మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు పెద్ద సైజు గుడ్డు అందివ్వాలని కళ్లెపల్లి ఎమ్పిటిసి జె.కన్నబాబు సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఉపాధి కూలీలకు బకాయిలు చెల్లించాలని, ఫీల్డు చానల్స్ త్రవ్వించాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ఆర్‌టిసి, ఆర్ఎండ్‌బి అధికారులు గైర్వజరయ్యారు. వైస్ ఎమ్పిపి ఎమ్.కొండమ్మ, ఎమ్ఐపిడిఒ రములమ్మ వివిధ జిల్లా అధికారులు ఈ సమావేశంలో హాజరయ్యారు.

## రూ. 2.75 లక్షలతో అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ప్లాట్ ఫారం

**- సంయుక్త కలక్టర్-2 నాగేశ్వర రావు**



విజయనగరం : నెల్లిమర్ల మండలం కొండ వెలగాడ గ్రామంలో గల వెయిట్ లిఫ్టింగ్ కేంద్రంలో రూ.2.75 లక్షలతో రాష్ట్ర క్రీడా ప్రాదికారిక సంస్థ ఆద్వర్యంలో అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ప్లాట్ ఫారం ఏర్పాటు చేసామని, దీనిని వెయిట్ లిఫ్టర్లు సద్వినియోగం చేసుకోవాలని, సంయుక్త కలక్టర్-2 కే.నాగేశ్వర రావు కోరారు. శుక్రవారం కొండ వెలగాడ గ్రామంలో ఈ ప్లాట్ ఫారమ్ ను ప్రారంబించిన జేసి-2 మాట్లాడుతూ ఈ కేంద్రం మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, ఐతే కేంద్రానికి సరైన యాక్సిస్ లేనందున, అందుకు ఇక్కడ అవకాశం, ఆస్కారం లేనందున, ప్రత్యామ్నాయ స్థలం గుర్తించాలని, తహసిల్దార్ చిన్నారావు ను ఆదేశించారు. గుజ్జింగి వలస లో కూడా వెయిట్ లిఫ్టింగ్ శిక్షణా కేంద్రాన్ని రూ. 50 లక్షలతో ఏర్పాటు చేయటానికి ప్రతిపాదించామని, ఈ సందర్భంగా జేసి-2 వెల్లడించారు. ఉపాధి హామీ కన్వర్జెన్సీ పనులక్రింద పాటశాలల్లో క్రీడా మైదానాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే 164 పాటశాలలు గుర్తించామని చెప్పారు. ఒక్కో పాటశాలకు ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టె అవకాశం ఉందని, ఐతే ఆయా పాటశాలల్లో ఉన్న అవకాశాల మేరకు, ఏర్పాటు చేయనున్న క్రీడలను దృష్టిలో పెట్టుకుని నిధులు వినియోగించటం జరుగుతుందని జేసి-2 వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు దత్తత తీసుకున్న ద్వారపూడి గ్రామ ఉన్నత పాటశాలకు రూ.30 వేలు విలువగల క్రీడా పరికరాలను, ఆ పాటశాల ప్రధానోపాధ్యాయులుకి అందచేసారు.

ఈ కార్యక్రమంలో,జెడ్పిటిసి సభ్యులు జి. సన్యాసి నాయుడు, తహసిల్దార్ చిన్నా రావు, మండల అభివృద్ధి అధికారి ఎ. రాజ్ కుమార్, జిల్లా క్రీడా ప్రాదికారిక సంస్థ అధికారి సూర్యారావు, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ ఎం. రమేష్ బాబు పలువురు రాష్ట్ర, జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టర్లు పాల్గొన్నారు.

# పురిటి బిడ్డలకు పుట్టెడు కష్టాలు

**ఫొటోతెరపి యూనిట్లు చాలక అష్టకష్టాలు**



ఫొటోతెరపి కోసం వేచి ఉన్న మహిళలు

ఒకే ఫొటోతెరపి యూనిట్‌లో ఇద్దరేసి చొప్పున వైద్య సేవలు పొందుతున్న దృశ్యం

నర్సీపట్నం : పండింటి బిడ్డ పురిట్లో నుండి భూమి మీదకు పడగానే పుట్టెడు కష్టాలు కమ్ముకుంటున్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ప్రతీ రోజూ జననాల సంఖ్య అధికమవుతుంది. ఫొటోతెరపీ యూనిట్లు చాలక, ఒక్కో దాంట్లోనే ఇద్దరేసి శిశువులను పెట్టి ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. అయినా ఇంకా వరుసలో అనేక మంది క్యూలో ఉంటే రేషన్ కోసమే,, బస్సు టిక్కెట్ కోసమే క్యూ నిలవాల్సి రావడం చూసిన పిల్లలు తల్లిదండ్రుల కష్టాలను చూసి కన్నీరు పర్యంతమవుతారు. కానీ నేడు శిశువులు భూమి మీద పడటంతో ఫొటోథెరిపీకై క్యూలో నిలబడాలని మన ప్రభుత్వం నేడు బాలింతలకు, తొలిచూలుకు ఇస్తున్న మొదటి బహుమతిగా మనం చెప్పవచ్చు. అనేక యూనిట్లు ఉన్నా అవి అందుబాటులోకి రావడం లేదు. అభివృద్ధి పేరుతో అటు పెద్దలు ఇటు పురిటి బిడ్డలు బాధలు అనుభవిస్తున్నారు. ఏరియా ఆసుపత్రిలో గోడలు తప్ప గోడు వినేవారు లేరని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా పరికరాలన్ని అందుబాటులోకి తెచ్చి తొలి చూలుకి ఏరియా ఆసుపత్రిలోని కష్టాలు కడలిలో స్నానాలు ఆచరించడం ఆపాలని పలువురు కోరుతున్నారు.

## వేములపూడిలో అన్నప్రసన, సీమంతాలు



నర్సీపట్నం : అన్నప్రసన, సీమంతాలను వేములపూడి గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. శుక్రవారం తమ కేంద్రాల పరిధిలో అర్హులకు, గడమాల ఆశాజ్యోతి, దేవుడమ్మ తదితర్లు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. లింక్ వర్కర్లు, ఆయాలు గ్రామంలో లబ్ధిదారులు ఉత్సాహంగా పాల్గన్నారు.అధికారులు కూటవేటు దూరంలో ఉన్నప్పటికీ రాకపోవడం విడ్డూరం.

# బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న దృశ్యం

గరివిడి: మండలంలో తోండ్రంగి ప్రభుత్వ పాఠశాలలో పని చేసి ఇటీవలనే బదిలీ అయిన భాస్కరరావు, పైడయ్యలకు శుక్రవారం తోండ్రంగి లో ఘనంగా సన్యానం చేసారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న వైస్ ఎంపిపి బలగం వెంకట్రావ్ మాట్లాడుతూ ఉద్యోగస్థులు పని చేసిన చోట చక్కగా విధి నిర్వాహణ బాధ్యతలు చేబడితే ఆ గ్రామ ప్రజలు మనస్సులో చిరస్థాయికి గుర్తు ఉంటారన్నారు. భాస్కరరావు, పైడయ్యలు తోండ్రంగి గ్రామంలో విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనయాడారు. వీరిని ఆధర్శంగా తీసుకొని ఉపాధ్యాయలందూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.వో పి. రామరావు తదితరులు పాల్గొన్నారు.

## అవయవదానంపై భారీ ర్యాలీ, మానవహారం



మానవహారం చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : మరణం తర్వాత కూడా మనం బతికే ఉండవచ్చునని, అది అవయవదానం ద్వారా సాధ్యమౌతుందని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. శుక్రవారం నర్సీపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవయమవాదం, రక్తదానంపై భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అబీద్‌సెంటర్ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జమీలు మాట్లాడుతూ బ్రెయిన్‌డెడ్ స్థితిలో ఉన్న మనిషి నుంచి అవయవములు సేకరించి ప్రాణాపాయస్థితిలో ఉన్న మరో రోగికి వాటిని అమర్చడాన్ని అవయవదానం అంటారన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారు ఎవరైనా సరే అవయవదానం చేయవచ్చునన్నారు. ఈ నెల 13న ఆదివారం అబీద్‌సెంటర్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అవయవదానం చేసే వారి పేర్లను నమోదు చేస్తారన్నారు. కావున పేర్లను నమోదు చేసుకొని తమ మానవత్వం చాటిచెప్పాలన్నారు. అదే విధంగా ఈ నెల 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా గల వినాయక టవర్స్ వద్ద స్వచ్ఛంధ రక్తదాన శిబిరం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ దంటేటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ సుతాపల్లి శ్రావణ్, ప్రోగ్రామ్ చైర్మన్ భేతిరెడ్డి విజయ్‌కుమార్, జెవి.రాజ్‌కుమార్, జె.నాగేంద్రరాజు, జెడ్పిహెచ్‌స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భగ్గుమంటున్న ఎండలు

యలమంచిలి రూరల్ : ఎండలు భగ్గుమంటున్నాయి. వర్షాల జాడ కానరాలేదు. దీంతో ప్రజలు ఎండలతో అల్లాడిపోతున్నారు. ఉదయం 10 గంటలకే ఎండలు సుర్రుమంటుండంతో రోడ్లపై ఎవరూ సంచరించడం లేదు. దీంతో రోడ్లన్ని నిర్మానుషంగా మారాయి. వృద్దులు, చిన్న పిల్లలు మరింత అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉండగా వర్షాలు లేక పోవడంతో ఇప్పటికే వేసిన వరి పంట ఎండుపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు ఇలాగే కొనసాగితే పంటలు కోల్పోవాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సబ్సిడి రుణాలపై ఇంటర్వ్యూలు

రావికమతం : శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సబ్సిడి రుణాలపై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపిడిఒ జయప్రకాశరావు ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. ఇటీవల ఆన్‌లైన్‌లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడి రుణాల కోసం దరఖాస్తు చేసుకొన్న వారు భారీ ఎత్తున కార్యాలయానికి హాజరయ్యారు. తమ సర్టిఫికెట్లను, అవసరమైన పత్రాలను బ్యాంకు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జయప్రకాశరావు మాట్లాడుతూ ఈ ఇంటర్వ్యూలకు విశేష స్పందన వచ్చింది. బ్యాంకు అధికారులు నిర్దేశించినవారికి రుణాలు అందజేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్‌కు స్థల సేకరణ

నర్సీపట్నం : ధర్మసాగరం గ్రామంలో సుందర్‌బాను వెళ్లేమార్గం వాటర్ ట్యాంకు వద్ద 25 సెంట్లు స్థలాన్ని సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్ కోసం తహసీల్దార్ వి.వి.రమణ స్థలాన్ని కేటాయించారు. ఈ మేరకు శుక్రవారం ఎంపిపి సుకల రమణమ్మ, తహసీల్దార్ రమణ ఆ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బిహెచ్‌వి.రమణబాబు, పంచాయతీక కార్యదర్శి రాజశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే "మీతో మీఎస్పీ"



విజయనగరం: ప్రజల సమమ్యలను తక్షణమే పరిష్కరించేందుకుగాను "మీతో-మీఎస్పీ" కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 గం॥ల నుండి 12 గం॥ల వరకు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జి. పాలరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి స్వయంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, బాధితుల సమస్యలను ఫోనులో అడిగి తెలుసుకున్నారు. సమస్యలను విన్న ఎస్పీ వాటిని పరిష్కరించేందుకుగాను వెంటనే చర్యలు కూడా చేపట్టారు. డెంకాడ మండలం మోదవలస గ్రామానికి చెందిన గౌరి అనే వ్యక్తి ఎస్పీగార్కి ఫోను చేస్తూ, తన తల్లికి చిల్లంగి ఉన్నదనే నెపంతో తన తల్లిని గ్రమస్తులు బెదిరిస్తున్నట్లు, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ డెంకాడ ఎస్ఐను విచారణ చేపట్టాల్సిందిగా ఆదేశించారు. స్థానిక పట్టణం, తోటపాలెంకు చెందిన ఒక వ్యక్తి ఎస్పీగార్కి ఫోను చేసి, అతను వేరొక వ్యక్తికి డబ్బులు అప్పు ఇచ్చినట్లు, తిరిగి డబ్బులు చెల్లించకుండా తనకు లాయర్ నోటీసు పంపినట్లు, సదరు వ్యక్తిపై చర్య తీసుకొని తనకు న్యాయం చేయవలసిందిగా కోరినారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ స్థానిక 1వ పట్టణ సిఐను విచారణ చేపట్టాల్సిందిగా ఆదేశించారు. మక్కువ గ్రామం మోడరన్ స్కూల్ నుండి ఒక వ్యక్తి ఫోన్ చేసి మోడరన్ స్కూల్‌కు సంబందించి రెండు ఎకరాల భూమి వివాదంలో ఉన్నట్లు, ఆ సమస్యను పరిష్కరించాలని కోరినారు. ఈ ఫిర్యాదు పై స్పందించాన ఎస్పీ మక్కువ ఎస్ఐకు సమస్య పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.

## ఋణాలను సద్వినియోగ పరుచుకోవాలి



సర్టిఫికెట్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు

గరివిడి: ప్రభుత్వం, బ్యాంకులు నుండి మంజూరైన ఋణాలను నిరుద్యోగ యువత సద్వినియోగపరుచుకోవాలని ఎంపిపి పైల సింహాచలం అన్నారు. ఎంపిపిఓ అన్నపూర్ణ దేవి ఆద్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బి.సి, ఎస్.సి, ఎస్.టి. కార్పొరేషన్ నుండి ఋణాలు కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి శుక్రవారం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ మరియు ఇంటర్వ్యూలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ గతంలో చాలా మంది లబ్ధిదారులు తీసుకున్న ఋణాలను సకాలంలో కట్టలేదు అన్నారు. దీనివలన కొత్తగా ఋణాలు ఇవ్వాలంటే బ్యాంకర్లు ముందుకు రావడం లేదు అన్నారు. మంజూరైన ఋణాలను లబ్ధిరాదులు చక్కగా వినియోగించుకొని బ్యాంకులకు కట్టావలసి డబ్బులు ప్రతినెల కట్టలన్నారు.

మండలానికి మొత్తం ఋణాలు 280 మంజూరు అయితే 620 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా వచ్చాయని అందులో 316 మంది దరఖాస్తుదారులు ఈ రోజు హాజరయ్యారని ఎంపిపి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పెరగనున్న ఇంటి పన్నులు

కొయ్యూరు : మన్యం ప్రజల నెత్తిన భారం పడనుంది. అగ్గిపెట్టెల్లాంటి చిన్న చిన్న గుడిసెలల్లో జీవనం సాగిస్తున్న గిరిజనులకు కూడా పన్ను పోటు తప్పడం లేదు. ఇంటి పన్ను పెంచేందుకు కొలతలుతీసుకోవడానికి అధికారులు ఆదేశాలు ఇచ్చారు. మన్యంలో అపార్టుమెంట్లు ఉండవు. రెండు అంతస్తుల గృహాలు, శ్లాబ్, పెంకిటిళ్లు, తాటాకు గృహాలు, జిఏ షీట్లు వేసిన ఇళ్లు ఎక్కువగా ఉంటాయి. పన్ను పెంచేందుకు వీలుగా ఈ గృహాల కొలతలు తీసుకొని, వాటి వివరాలను జియోట్యాగింగ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కొలతలు తీసుకొని ఆన్‌లైన్ చేయాలంటే ఫోర్‌జి సేవలు అందుబాటులో ఉండాలి. మన్యంలో చాలా చోట్ల ఇప్పటికే త్రిజి సేవలకే దిక్కులేదు. ఇప్పుడు పోర్‌జి సేవలు కావాలంటే ఎంత సమయం పడుతుందో చెప్పలేని పరిస్థితి. ఇళ్ల సర్వేకు కనీసం 10శాతం గృహాలకు కూడా సర్వే చేయలేమని కార్యదర్శులు చెబుతున్నారు. ఈ సర్వే కోసం ఆయా పంచాయతీల కార్యదర్శులు అవసరం మేరకు తమకు సహాయకులుగా కూలీలను వినియోగించుకోవచ్చు. కొలతలను నమోదు చేసినందుకు ఒక్కొక్క ఇంటికి రూ.13చొప్పున చెల్లిస్తారు. ఆ సొమ్మును కూలీలకు చెల్లించవచ్చు. కొలతలు తీసుకోవడం సులభమే అయినా తరువాత ఆ వివరాలను జియోట్యాగింగ్ చేయడం కష్టంగా ఉంటుంది. కొన్ని పంచాయతీలు పెద్దవిగా ఉన్నాయి. కొన్ని పంచాయతీలో ముగ్గురు లేదా నలుగుర్ని నియమిస్తే త్వరగా పూర్తి చేయవచ్చు. ఎటక్చి ఆన్‌లైన్ అంత సులభం కాదు.

## అయ్యా బస్సును ఆపండి సార్ ...



సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ ఎస్సి కాలనీ వాసులు వాల్తేర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ కు ఓ వినతి పత్రాన్ని సమర్పించారు. ఎస్సి కాలనీ వద్ద 68కె , 368 బస్సులు ఆపటం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ ప్రాంతం నుండి సింహాచలం, పైనాపిల్ కాలనీ, సెంట్రల్ జైలు నుండి నిత్యం పాఠశాల, కళాశాల విద్యార్థులు , ప్రయివేట్, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూలి పనులు చేసుకునేవారికి పైన తెలిపిన బస్సులు రాక పోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటాయని కనుక సదరు బస్సు డిపో మేనేజర్ వారి మా వినతిని మన్నించి బస్సు సింహాచలం ఎస్సి కాలనీ, కుమ్మరదిబ్బ వద్దలు బస్సులు ఆపాలని కోరారు.

### స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

విజయవాడ : స్వాతంత్ర్య వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కోన శశిధర్ జిల్లా అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లపై కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అన్ని తరగతులకు చెందిన ఉద్యోగులు వేడుకల్లో విధిగా పాల్గొనాలని సూచించారు. ఆరోజున ప్రదర్శించే శాఖల శకటాలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతిబింబించేవిగా ఉండాల ని, ఉత్తమ శకటాలను ఎంపిక చేసి బహు మతులను అందజేస్తామన్నారు.


**మహారాజశ్రీ విశాఖపట్టణం ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి వారి కోర్టు**

**G.O.P. No. 666/2017**

Between :

Mohammed Javeed and another .. Petitioner

And

Nil .. Respondent

**జనరల్ నోటీసు**

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా లేటు అబ్దుల్ వాహెబ్ గారు తమన్నా సుల్తాన్‌కి తండ్రి అయివున్నందున వారి యొక్క బకాయి, ఫ్యామిలీ పెన్షన్ మరియు నెల వారీ ఫ్యామిలీ పెన్షన్‌లు సదరు తమన్నా సుల్తాన్ రాబట్టుకొనుటకు గాను, సదరు తమన్నా సుల్తాన్ అవివివాహితురాలు మరియు మానసిక వైకల్యంతో బాధపడుతున్నందున సదరు తమన్నా సుల్తాన్‌కు గార్డియన్‌గా నియమించమని పై పిటిషనర్, పై కోర్టులో, పై నెంబర్ కేసు దాఖలు చేసి వున్నారు. ఈ కేసు **తేది 01-09-2017** వాయిదా అయినందున ఆ రోజు **ఉదయం 10.30 గం॥** పై విషయమై ఎవరికైననూ ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడలా స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియజేయగలరు. లేని పక్షాన ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

**S. PRADEEP KUMAR**
**B. KALAVATHI**
**ADVOCATES**
**VISAKHAPATNAM**
**Cell No. 98499 08969**

### భారతీయ జనతా పార్టీ విశాఖ నగర కార్యాలయంలో

# నగర వార్డు అధ్యక్షుల సమావేశం




విశాఖపట్నం : శుక్రవారం భారతీయ జనతా పార్టీ విశాఖ నగర కార్యాలయంలో నగర వార్డు అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆగస్టు 13 న నిర్వహించబోయే తిరంగా యాత్ర - బైక్ ర్యాలీ గూర్చి చర్చించారు. బీచ్ రోడ్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మొదల య్యే ఈ బైక్ ర్యాలీ రామకృష్ణ బీచ్ రోడ్, కోస్టల్ బాటరీ, కలెక్టర్ ఆఫీస్,జగదాంబ జంక్షన్, ప్రకాష్ రావుపేట, డాబాగార్డెన్స్ మీదుగా అంబెడ్కర్ విగ్రహం వద్ద ముగుస్తుంది. అలాగే ఆగస్టు 15న నగర మరియు వార్డులలో 70వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు నిర్వహించాలని వార్డు అధ్యక్షులకు తెలియజేసారు. నగర అధ్యక్షులు వీ నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శులు అప్పలకొండ యాదవ్, వీ రవీంద్ర రెడ్డి, నగర ఉపాధ్యక్షులు కేశవకాంత్, అసెంబ్లీ కన్వీనర్లు విజయానంద రెడ్డి, శ్రీరామమూర్తి, సోమయాజులు, మంగయ్య నాయుడు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యదేవుని సన్నిధిలో ఉచిత సామూహిక వరలక్ష్మీవ్రతాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాల కార్యక్రమం దేవస్థానం వారు ఏర్పాటు చేసారు. ముందుగా వేదమంత్రాలు, సన్నాయి, వాయిద్యాలు నడుమ ఆలయ ఈవో ఈరంకి.జగన్నాధరావు, చైర్మన్ రాజా ఐవి రోహిత్ ల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం అమ్మవారికి శ్రీసూక్త విధంగా ద్యాన ఆవాహనాది షోడశోపచార పూజలు చేసి నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించిన అనంతరం అర్చకులచే మహిళా మణుల చేత సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిపించారు. ఈ వ్రతాములలో అధిక సంఖ్యాలో మహిళలు వ్రతాలు ఆచరించే విధముగా ఏర్పాట్లు చేసారు.

ఈ వ్రతాలు శ్రీ స్వామివారి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హజరై ఈ వ్రతాలను ఎంతో భక్తి శ్రద్దలతో ఆచరించారు.అమ్మవారిని సుగంధ పుష్పాలతో శోభాయమానముగా అలం కరించారు. ఈ వ్రతాలను సుమారు 3000 మంది ఆచరించినట్లు ఆలయ అధికారులు వెల్లడిం చారు. వ్రతాలు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా టిడిపి నాయకుడు యాళ్ళ జన్మదిన వేడుకలు

పాయకరావుపేట : శ్రీ పాండురంగ స్వామి దేవస్థానం చైర్మన్, టిడిపి నాయకుడు యాళ్ళ వరహాలబాబు పుట్టినరోజు వేడుకలను పాయక రావుపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకను వరహాలబాబ్ కట్ చేసారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు యాళ్ళకు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండలశాఖ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ మృదు స్వభావి, సౌమ్యునిగా పేరు తెచ్చుకున్న బాబు, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సం పాదించి ప్రజలకు సేవ చేస్తారనే ఆశాభావం వ్యక్తం చెసారు. పాల్తేరు1, రాజవరం ఎంపిటీసీలు దాసరి అప్పారావు, బొంది కాశి మాట్లాడుతూ రాజకీయాల్లో అంచె లంచెలుగా ఎదుగుతున్న యాళ్ళకు భవిష్యత్ పూలబాట కావాలని ఆ కాంక్షించారు. యాళ్ళ వరహాలబాబు మాట్లాడు తూ తన అభివృద్ధిని కాంక్షిస్తూ, తన జన్మదినం సందర్భంగా ఆశీసులందజేసిన వారందిరికీ ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ షుగర్స్ సిడిసి చైర్మన్ బోయిడి శ్రీను,టిడిపి నాయకులు కట్టా శ్రీను, యాళ్ళ సన్నిబాబు, వార్డు సభ్యురాలు నారపురెడ్డి పద్మావతి, వస్త్ర వ్యాపారి దేవవరపు వెంకట రమణ,విలియంకేరి తదితరులతో పాటు యాళ్ళ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి

రావులపాలెం : గత సంవత్సరం రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలు నిమిత్తం రావులపాలెం పోలీసు వారి ఆధ్వర్యంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యార్థులతో కలసి ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భముగా ప్రమాదాల నివారణకు తగు చర్యలు ఏర్పాటు చేస్తామని అప్పటి అధికారులు తెలిపారని అసోసియేషన్ అధ్యక్షుడు కొవ్వూరి సుధాకరరెడ్డి తెలిపారన్నారు. కాని సంవత్సర కాలం గడిచినా ఈ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ఊబలంక నుండి రావులపాలెం సెంటరుకు వచ్చే మార్గం ఆక్రమణలకు గురై ప్రమాదాలకు నిలయమైందని, ఈ మార్గంలో చిన్న చిన్న సందులు ఉండడంతో అక్కడ స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈవిధంగా స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని, తద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని శుక్రవారం స్థానిక తహశీల్దారుకు, ఆర్ & బి డిపార్టుమెంటు, పంచాయితీ, పోలీస్ స్టేషన్ వార్లకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కంకటాల పవన్ మణికంఠ, అంగర కిషోర్, నందిగామ సురేంద్ర, పవన్ కుమార్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాబాకు వెండి కవచం బహూకరణ



రావులపాలెం : రావులపాలెం ముసలి రామాలయ ప్రాంగణంలో వేంచేసియున్న సీతారామ చంద్రస్వామి, షిర్డిసాయి బాబా వార్ల ఆలయంలో శ్రీ లక్ష్మణ స్వామి వార్లకు యలమర్తి సత్యశేఖరరావు, ధనలక్ష్మి దంపతులు అరకేజి వెండితో కవచాన్ని తయారు చేయించి స్వామికి అందజేసారు. అనంతరం ఆలయ అర్చకులు పాణంగిపల్లి జనార్ధన కేశవ మూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వార్కి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ప్లాంట్ విస్తరణకు

## *బ్రిడ్జ్‌స్టోన్ 304.3 మిలియన్ డాలర్ల ఇన్వెస్ట్*

విశాఖపట్నం : బ్రిడ్జిస్టోన్ కార్పొరేషన్ గ్రూప్ కంపెనీ, ప్రపంచపు అతిపెద్ద టైర్ మరియు రబ్బర్ కంపెనీ అయిన బ్రిడ్జిస్టోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పుణె (చకన్), ఇండోర్ (ఖెదా) ప్లాంట్లు రెండింటిని 304.3 మిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో విస్తరించనున్నట్లుగా ప్రకటించింది. రానున్న ఐదేళ్ళలో దశలవారీగా పెట్టుబడి పెట్టనుంది. పెరిగిపోతున్న టైర్ డిమాండ్‌ను తీర్చేందుకు ఈ పెట్టబడి తోడ్పడుతుంది. అంతేగాకుండా నైపుణ్య కార్మిక సిబ్బందికి ఉద్యోగాలను కూడా అందిస్తుంది.

ఈ సందర్భంగా బ్రిడ్జిస్టోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కజుతొషి ఒయామా మాట్లాడుతూ ప్రపంచంలో శరవేగంతో విస్తరిస్తున్న మార్కెట్లలో ఒకటైన భారతదేశంలో బ్రిడ్జిస్టోన్ ఉనికిని ఈ పెట్టుబడి దృఢపరుస్తుందన్నారు.

# కొనసాగుతున్న వ్యవసాయ విద్యార్థుల ఆందోళన

తిరుపతి : తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు జీవో నెంబరు 64ను రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. నకిలీ వ్యవసాయ విద్యను ప్రోత్సహించేలా ఉన్న ఈ జీవోను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 4నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విద్యార్థులు నిరసనలు చేపట్టారు.

దీనిలో భాగంగా తిరుపతిలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆందోళనలు ప్రారంభించారు.

### శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో

# స్వచ్ఛ పక్షోత్సవాలు




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల ఆద్వర్యంలో నన్నయ్య యూనివర్సిటీ తలపెట్టిన స్వచ్ఛ పక్షోత్సవాలు ఆగష్టు 1 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యదేవ జూనియర్ కాలేజీ ఎన్ యస్ యస్ విభాగం స్వచ్ఛతపై పలు కార్యక్రమాలు చేపట్టామని ఎన్ యస్ యస్ లీగల్ అధికారి గంటా.నీల వెంకట్ తెలిపారు.ముఖ్యంగా ఎన్ యస్ యస్ వాలంటీర్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లతో, ప్లకార్డులతో స్వచ్ఛతపై ప్రిన్సిపల్ డొంకాడ గిరి, బోటనీ లెక్చరర్ వెంకట్ ప్రారంభించారు. స్ధానిక పాత బస్ స్ధాండ్‌లో రోటరీ షెల్టర్‌ను వాలంటీర్లు శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో స్ధానిక ఎస్సై పార్ధసారధి విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఆర్ టిసి కాంప్లెక్స్‌లో స్వచ్ఛత కార్యక్రమంలో డిపో మేనేజర్ రామకృష్ణ, సీనియర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ చెల్లారావుగారు లెట్రిన్ మరియు మూత్ర విషర్జన నిసేద బోర్డులను ఏర్పాటు చేసి బ్లీచింగ్ ముగ్గును విద్యార్థులతో కలసి పరిసరాలలో చల్లించారు.

అదేవిధంగా దేవస్థానం హస్పటల్ నందు డా.పాండురంగారావు పల్లెల శుభ్రత, ఆరోగ్యం పట్ల వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఆర్ టిసి డిపో మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామంపట్ల భాద్యత గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు రాజు, హరిప్రసాద్, లీగల్ అధికారి వీవభద్రరావు పాల్గొన్నారు.



**కాకినాడ 39 వ డివిజన్ తెలుగుదేశం అభ్యరి మల్లిపూడి నాగ సూర్యదీపిక శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమె వెంట మిషన్‌టుది నేషన్ అధినేత, తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత యెల్చూరి పాపారావు తదితరులు పాల్గొన్నారు.**

# ఆర్ధిక సహాయం అందించిన కాపు నాయకులు



ఆలమూరు : ఇటీవల ఆలమూరు గ్రామానికి చెందిన పైలా గణేష్ రోడ్డు ప్రమాదంలో కాలు చెయ్యి విరిగిపోవడంతో కాకినాడ ప్రభుత్వా సుపత్రిలో చికిత్స పొంది శుక్రవారం యింటికి వచ్చిన ఆయన కుటుంబానికి శ్రీకృష్ణదేవరాయ కాపుసంఘం ఆధ్వర్యంలో ఆర్ధిక సహాయం అందజేసారు. ఆర్ధిక సహాయం అందించిన వారిలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రామానుజుల శేషగిరిరావు, మండల కాపు సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకరరావు, శ్రీకృష్ణదేవరాయ గ్రామ కాపుసంఘం అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), తదితరులు వున్నారు. శుక్రవారం ప్రభాకరరావు స్వగృహంలో జరిగిన ఒక కార్యక్రమంలో గణేష్ కుటుంబానికి ఒక బియ్యం బస్తా, కొంత ఆర్ధిక సహాయం అందజేసారు.

ఈ కార్యక్రమంలో కాపు సంఘం సెక్రటరీ ఎలుగబంట్ల సాయిబాబు, చల్లా భూషణం, కొమ్మిశెట్టి శ్రీనివాను (చిన్న), నామన దుర్గాప్రసాద్, కోలా ప్రకాష్, మానేపల్లి శ్రీనివాసు, పురుషోత్తం వీర్రాజు, బాలాజీ తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

# కన్నులపండుగగా బేబి లక్ష్మి,, ఉమాశంకర్‌ల వివాహం



యానాం : ప్రముఖుల ఆశీర్వాదాల మధ్య మల్లాడి బేబి లక్ష్మీ ఉమాశంకర్‌ల వివాహం కన్నులపండుగగా జరిగింది. శుక్రవారం దరియాలతిప్ప, యానాం పట్టణ ప్రాంతాలోని పురవీధుల్లో గుర్రపు బండిపై బేబి లక్ష్మిని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగించారు. ఈ సంద ర్భంగా భారీఎత్తున బాణా సంచా కాల్పులు నిర్వహించారు. ఉగాది విశిష్టసేవా పురస్కార అవార్డు గ్రహీత మల్లాడి సత్తిబాబు కుమార్తె బేబి లక్ష్మిని తాతయ్య, నాన్నమ్మలు మల్లాడి సూర్యనారాయణ, వెంకటరత్నం, పెద్దనాన్నలు, చిన్నాన్నల ఆశీర్వా దం తీసుకొని ఊరేగిం పుగా బెజవాడ గార్డెన్స్‌లోని అగ్నికులక్షత్రియ కల్యాణమండపంలోని వివాహవేదికవద్దకు చేరుకున్నారు. వివాహవేదికపై వరుడుని, వధువుని కూర్చనబెట్టి ప్రముఖుల ఆశీర్వాదనలతో కన్నులపండువగా జరిగింది. ఈ వివాహవేడుకలకు జిల్లా నలుమూలలు నుండి వేలాదిమంది తరలిరావడంతో పండగ వాతావరణం నెలకొంది. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, సతీమణి ఉదయలక్ష్మిలు వధువరులను ఆశీర్వదించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌కుచెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు రాజకీయ ప్రముఖులు తరలివచ్చి ఆశీర్వదించారు. రాత్రి 3 గంటలకు వధువరులకు వివాహం వేధపండితులు జరిపించారు. వివాహానికి విచ్చేసిన ప్రతిఒక్కరికీ మల్లాడి సత్తిబాబు కృతజ్ఞతలు తెలిపారు.



# దుర్గసోముప్రసాద్ సేవలు శ్లాఘనీయం: పలివెల

## చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్ధులకు నోటు పుస్తకాల పంపిణీ

కాకినాడ : దుర్గా సోము ప్రసాద్ సేవలు శ్లాఘనీయమని ఇంద్రపాలెం మాజీ సర్పంచ్ పలివెల వీరబాబు కొనియాడారు. దుర్గా సోముప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇంద్రపాలెం మండలపరిషత్ ప్రాధమిక పాఠశాల విద్యార్ధుకు శుక్రవారం పుస్తకాలు పంపిణీ చేశారు. ట్రస్టు అధినేత సోముప్రసాద్ , ఆయన కుమార్తె స్వాతి చేతుల మీదుగా 1 నుండి 5వ తరగతి వరకు సుమారు 150 మందికి పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇంద్రపాలెం మాజీ సర్పంచ్ పలివెల వీరబాబు మాట్లాడుతూ సోముదుర్గా ప్రసాద్ కష్టజీవిగా ఎదిగి ఆర్ధికంగా స్ధిరపడిన తరువాత తనాదాయంలో కొంత భాగం సమాజంలో పేదల విద్య, వైద్య అవసరాలకు ఉపయోగించాలనే తపనతో కృషి చేస్తున్నారన్నారు. ఎందరో పేద విద్యార్ధులకు ఫీజులు కడుతున్నారని, అనేక మంది పేద రోగులకు అవసరమగు సహాయం అందిస్తున్నారన్నారు. అంతే కాక ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడున్నారు. ఆయన సేవలు మరువ లేనివని కొనియాడారు. కాకినాడ నగరంలో పరిసర ప్రాంతాలలో సోము ప్రసాద్ ట్రస్ట్ సేవలు ఎప్పటికీ నిలిచి ఉంటాయన్నారు. ఆమనస్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ తమ శక్తి మేరకు ఇతరులకు



సహాయం చేయాలన్నారు. ఇంద్రపాలెంలో గత 15సంవత్సరాలుగా విద్యార్ధులకు పుస్తకాల పంపిణీ చేస్తున్నారన్నారు. గ్రామ ప్రజలం దరి తరుపున సోముప్రసాద్ సేవలకు వీరబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జిఎంకె, కుమారి, పాఠశాల చైర్మన్ పలివెల దుర్గ, మాజీ సర్పంచ్ గుత్తుల రామలింగేశ్వరరావు, జిహెచ్ భాస్కర్, విజయకుమార్, ఉపాధ్యా యులు దుర్గా రత్నం మోహన్ రెడ్డి, నాగేశ్వరరావు ,కె.హేమలత, రాంబాబు,చంద్రరావు,రాజులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# జయ జానకి నాయక

## రివ్యూ

**మాస్ దర్శకులలో బోయపాటి శ్రీను శైలి విభిన్నం. ఏ కథ తీసుకొన్నా.. అందులో తగినంత యాక్షన్ మిక్స్ చేయాల్సిందే. 'భద్ర' నుంచి 'సరైనోడు' వరకూ ఆయన బలం.. ఆ యాక్షనే. బడా స్టార్లతో పనిచేసిన బోయపాటి తొలిసారి ఓ యువ కథానాయకుడితో జట్టు కట్టారు. పైగా.. ఓ ప్రేమకథని ఎంచుకొన్నారు. మాస్ టైటిళ్లతో అదరగొట్టే శ్రీను.. ఈసారి 'జయ జానకి నాయక' అనే సున్నితమైన పేరు పెట్టారు. మరి ఈ ప్రయత్నం బోయపాటికి ఎలాంటి ఫలితాన్ని ఇచ్చింది? బోయపాటి ఆవిష్కరించిన ఆ సరికొత్త కోణం ఏమిటి? 'జయ జానకి నాయక' ఏ తరహా చిత్రం?**







**కథేంటంటే:** గగన్(బెల్లంకొండ శ్రీనివాస్)కు కుటుంబం అంటే చాలా ఇష్టం. నాన్న చక్రవర్తి (శరత్‌కుమార్) అన్నయ్య(నందు)లంటే అతనికి ప్రాణం. గగన్‌కు స్వీటీ(రకుల్‌ప్రీత్‌సింగ్) పరిచయం అవుతుంది. ఆమె రాకతో చక్రవర్తి ఇంటి స్వరూపమే మారిపోతుంది. స్వీటీ-గగన్ ప్రేమించుకుంటారు. అయితే స్వీటీ జీవితంలో అనుకోని ఓ సంఘటన ఎదురవుతుంది. అప్పటి వరకూ సీతాకోకచిలుకలా ఎగిరిన ఆమె.. ఒక్కసారిగా పంజరంలో పావురం అవుతుంది. అలాంటి స్వీటీని రక్షించడానికి గగన్ కుటుంబం ఏం చేసింది? అశ్వింత్ నారాయణ (జగపతిబాబు)కీ, స్వీటీకి ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాలు తెరమీద చూడాలి.

ఎలా ఉందంటే: ఇదో ప్రేమ కథ. ప్రేమించిన అమ్మాయి కోసం ఓ యువకుడు ఏం చేశాడు? ఎవరిపై పోరాటం చేశాడు? అనే ఇతివృత్తంతో సాగుతుంది. ఆ కథ చుట్టూనే యాక్షన్ ఎమోషన్ సన్నివేశాలను అల్లుకున్నాడు దర్శకుడు. బోయపాటి శ్రీను ప్రధాన బలం యాక్షన్. అతను ఏ కథ ఎంచుకున్నా యాక్షన్.. మాస్ మసాలా బాగా దట్టిస్తాడు. ఈసారి అదే దారిలో నడిచాడు. సినిమా ప్రారంభం నుంచే ఓ ఎమోషన్ డ్రైవ్‌తో సాగుతుంది. యాక్షన్ ఘట్టాలు, వాటి ముందు వచ్చే లీడ్ సన్నివేశాలను దర్శకుడు బాగా రాసుకున్నాడు. దాంతో మాస్ ప్రేక్షకులకు ఆయా సన్నివేశాలు నచ్చుతాయి. పరువు-పంతం వీటి నడుమ ఓ అమ్మాయి ఎలా నలిగిపోయింది అనే విషయాన్ని దర్శకుడు సమర్థంగా తెరకెక్కించగలిగాడు. హంసలదీవిలో తెరకెక్కించిన యాక్షన్ ఎపిసోడ్ సినిమా మొత్తానికి హైలైట్‌గా నిలుస్తుంది. శరత్‌కుమార్ ఉన్న సన్నివేశాలు కుటుంబ ప్రేక్షకులకు నచ్చుతాయి. ఇదో ప్రేమకథ అయినప్పటికీ నాయకనాయికల మధ్య రొమాన్స్ కంటే హీరో-విలన్ల మధ్య ఎమోషన్‌కు దర్శకుడు పెద్ద పీట వేయడం గమనార్హం. లెక్కకు మించిన యాక్షన్ సన్నివేశాలతో తెరపై అధిక భాగం ఫైట్లకే పరిమితం చేసినా, దాని చుట్టూ ఎమోషన్ సన్నివేశాలు ప్రేక్షకుడిని కదలకుండా చేస్తాయి.

ఎవరెలా చేశారంటే: బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కు ఇది మూడో సినిమా. అతని బలాలు, బలహీనతలు బోయపాటి బాగా గమనించాడు. అందుకు తగినట్టుగానే సన్నివేశాలు రాసుకున్నాడు. యాక్షన్, న ృత్య సన్నివేశాల్లో శ్రీనివాస్ ప్రతిభ కనిపిస్తుంది. క్లైమాక్స్‌లో ఎమోషనల్ డైలాగ్‌లు బాగా పలికాడు. రకుల్ పాత్ర రెండు కోణాల్లో సాగుతుంది. తొలి సగం ఓ సాధారణ అమ్మాయిగా కనిపించిన ఆమె.. ద్వితీయార్ధంలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న అమ్మాయిగా, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో ఆకట్టుకుంది. జగపతిబాబు ఈ చిత్రంలో మరింత స్టైలిష్‌గా కనిపించారు. ఆయన వచ్చే ఆరంభ సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. నందూకి కూడా మంచి పాత్రే దక్కింది. శరత్‌కుమార్ నటన, ఆయన చుట్టూ నడిపించిన సన్నివేశాలు అలరిస్తాయి. చాలా కాలం తర్వాత వాణీ విశ్వనాథ్ తెరపై కనిపించారు. అయితే ఆ పాత్రకు ప్రాధాన్యం దక్కలేదు.

సాంకేతికంగా..: చిత్రంలో అడుగడుగునా భారీతనం, నిర్మాణ విలువలు కనిపిస్తాయి. చిన్న పాత్రలోనూ గుర్తింపు ఉన్న నటుడే కనిస్తాడు. దేవిశ్రీ ప్రసాద్ నేపథ్య సంగీతం బాగుంది. 'వీడే వీడే' అనే పాటలో సాహిత్యం ఆకట్టుకుంటుంది.


రిషీ పంజాబీ కెమెరా పనితనం మరో ప్రధాన ఆకర్షణ. కేథరిన్ ఐటమ్ సాంగ్ బాగున్నా, ఇరికించినట్టు అనిపిస్తుంది. బోయపాటి శ్రీను తనదైన మార్కు చూపించాడు. కథా, కథనాల్లో మలుపులు ఉన్నా అవి సమర్థంగా తెరపై చూపించకపోవడం కొంత లోపంగా చెప్పుకోవచ్చు.

# 'నేనే రాజు నేనే మంత్రి'

## పబ్లిక్ టాక్



తేజ దర్శకత్వంలో తెరకెక్కిన 'నేనే రాజు నేనే మంత్రి' మూవీ గ్రాండ్ గా రిలీజైంది. ఇప్పటికే ఇండియాతో పాటు విదేశాల్లో పలు చోట్ల ప్రీమియర్ షోలు వేశారు. రానా, కాజల్ హీరో హీరోయిన్లుగా కేథరిన్, నవదీప్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రానికి ఆడియన్స్ నుండి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది అవ మీ టికెట్స్ ను వెంటనే బుక్ చేసుకోండి! పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో హీరో హీరోయిన్ల మధ్య జరిగే లవ్ స్టోరీ కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచిందరి అంటున్నారు. ఆడియన్స్ నుండి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే సినిమా హిట్ కావడం ఖాయం అంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. జోగేంద్ర (రానా దగ్గుబాటి) విలేజ్‌లో వడ్డీవ్యాపారం చేసే యువకుడు. తన గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేస్తాడు. కొన్ని రాజకీయ పరిణామాల వల్ల జోగేంద్ర సీఎం తనికెళ్ల భరణి కేబినెట్‌లొ మంత్రి అవుతాడు. తనకు ఎదురైన కొన్ని సంఘటనలతో తానే సీఎం అవ్వాలని ప్రయత్నిస్తాడు. అయితే పార్టీలోని పరిస్థితులు అందుకు సహకరించక పోవడంతో తన పదవికి రాజీనామా చేసి ఇండిపెండెంట్ క్యాండిడేట్‌గా చేస్తాడు. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఏమిటి? అనేది తర్వాతి స్టోరీ... నేనే రాజు నేనే మంత్రి మూవీలో రానా పెరార్మేన్స్ సినిమాకు మెయిన్ హైలెట్. కాజల్ అందంతో మెప్పించింది. రానా, కాజల్ మధ్య కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అయింది. కేథరిన్, నవదీప్, అశుతోష్ రానా, శివాజీ రాజా, తనికెళ్ల భరణి, అజయ్, ప్రదీప్ రావత్ తమ తమ పాత్రలకు న్యాయం చేశారు. నేనే రాజు నేనే మంత్రి మూవీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ బావున్నాయి. బ్యాగ్రౌండ్ స్కోర్, సినిమా పిక్చరైజేషన్, యాక్షన్ సీన్లు, పంచ్ డైలాగులు ఇలా అన్ని టెక్నికల్ విభాగాలు ప్రేక్షకులను మెప్పించాయి. సినిమాపై ఆడియన్స్ ట్విట్టర్ ద్వారా వెల్లడించిన అభిప్రాయాల ప్రకారం ఫస్టాఫ్ చాలా బావుంది. అయితే సెకండాఫ్ లో ఓవర్ డోస్ సెంటిమెంట్ ప్రేక్షకుల సహనాన్ని పరీక్షిస్తాయని తెలుస్తోంది.



# అబద్ధం ఆడితే అతికినట్టుండాలి కానీ....!

## "లై" రివ్యూ



నితిన్... దాదాపు ఏ తెలుగు హీరోకీ రానంత క్రైసిస్ ని ఎదుర్కొని కూడా తానేమిటో నిరూపించుకున్న యువ నటుడు. అతని వయస్సులో కెరీర్ పూర్తిగా సెట్ కాకముందే నితిన్ కి ఎదురైన ఫ్లాప్ లు మామూలువి కాదు. దాదాపు నితిన్ పని ఇక అయిపోయిందీ అనుకున్న టైం లో మళ్ళీ లేచి నిలబడ్డాడు. టాలీవుడ్ కి కావాల్సిన నటన అనే "స్టఫ్" తో మళ్ళీ ఎదిగాడు. ఒక్కొక్క సినిమానీ ఎటువంటి పెద్ద అంచనాలు లేకుండానే రిలీజ్ తర్వాత సైలెంట్ హిట్ అన్న టాక్ తో తన స్టామినా తో సినిమాని నడిపించగల స్థాయి కి ఎదిగాడు. అయితే ఈసారి మళ్ళీ స్టైలిష్ లుక్ తో వచ్చి "యావరేజ్ కంటే తక్కువే" అనిపించుకునేలా తయారయ్యాడు. సారీ...! సినిమాని హను రాఘవపూడితో కలిసి అలా తయారు చేసాడు... చాలా అంచనాలతో వచ్చింది "లై" ఇదివరకు ఎన్నడూ లేనంత స్టైలిష్ లుక్ తో నితిన్, స్ట్రైట్ సినిమాలో విలన్ గా చేసిన నిన్నటితరం యాక్షన్ కింగ్ అర్జున్, టాలీవుడ్ లో ఒక డిఫరెంట్ ఫీల్ ఉండే సినిమా అందాల రాక్షసీ, నానీ కెరీర్ లోనే గుర్తుండిపోయే సినిమా "క ృష?గాడి వీర ప్రేమ గాథ" లాంటి సినిమాలని తీసిన హను రాఘవపూడి దర్శకత్వం.... ఇవన్నీ ఉంటే ప్రేక్షకుడు ఎంత ఎక్స్పెక్ట్ చెస్తాడు...? మరి ప్రేక్షకుడు కొరుకున్నది దొరికిందా? లై "నిజంగా" ఎంత ఆకట్టుకోగలిగిందీ అన్నది ఇప్పుడు చూద్దాం... అబద్ధాల మీద మాత్రమే బతకగలం అని చిన్నతనం నుంచే మైండ్ ని ఫిక్స్ చేసుకున్న ఒక అబ్బాయి జీవితం మొత్తం అబద్ధాలతో నింపేసుకుంటాడు సత్యం (నితిన్) పేరు మాత్రమే సత్యం కానీ ఎప్పుడూ నిజం చెప్పడు. ఎలాంటి భాధ్యతలు లేని కుర్రాడు. పెద్దింటి అమ్మాయిని పెళ్లాడాలనే ఆలోచనతో ఉన్న సత్యానికి చైత్ర (మేఘా ఆకాష్) పరిచయం అవుతుంది. ఒక విచిత్రమైన కారణం (చెప్తే క్యామిడీకంటే ఎక్కువ నవ్వుతారు) తో పెళ్ళి క్యాన్సిల్ చేసుకున్న చైత్ర పిల్ల మన సత్యం తో కలిసి యూఎస్ ట్రిప్ కి బయల్దేరుతుంది. పాపం అబద్దాలే కాకుండా మనోడు మాంచి స్టైలిష్ గా కూడా కనిపించటం తో ఎంచక్కా ఇద్దరు ఒకరికి ఒకరు అబద్ధాలు చెప్పుకుంటూ ప్రేమలో పడతారు. ఇంతా ప్రేమ లోపడ్డాక విలన్ కూడా "ఉండాలికాబట్టి" ఇక వీరిమధ్యన విలన్ పద్మనాభం (అర్జున్) వస్తాడు. ఇక అంతలోనే ఇంతలోనే స్టోరీలో ఊహించని ట్విస్ట్ (నిజానికి ఇది ఊహించగలిగే ట్విస్టే) వచ్చేసి సినిమాని మలుపు తిప్పేసి పోతుంది. అనాధగా పెరిగి లైఫ్ మీద పెద్దగా ఫోకస్ లేని ఇతను ఆ అమ్మాయి కారణంగా ఒక ఇబ్బంది లో ఇరుక్కుని ఇంటర్వెల్ లో తానేంటో , అతని కుటుంబం ఏంటో తెలుసుకుంటాడు. ఇక్కడ ఒక అదుతేమైన ట్విస్ట్ తో ఇంటర్వెల్ బ్యాంగ్ వస్తుంది. ఇక సత్యం ఆ మలుపులు తురుగుతూ ఫైటింగులు చేస్తూ క్లైమాక్స్ దాకా వెళ్ళిపోతాడు..? అసలు ఈ విలన్ ఎవరు..? ఆ పద్మనాభానికీ ఈ అబద్దాల సత్యానికీ ఎందుకు గొడవొచ్చింది,? వీరి మధ్య ఏం జరిగింది అన్నది అసలు కథ. నిజానికి ఇంకాస్త శ్రద్ధ తీసుకుంటే బాక్సులు పేలిపోయే కథే ఇది.... ఇప్పటి వరకూ మనం చూసిన నితిన్ ఒకటైతే లై లో కనిపించే అసత్యాల "సత్యం" ఒకెత్తు. స్టైలిష్ లుక్ లోనూ, బాడీ లాంగ్వేజ్ లోనూ విపరీతమైన ఈజ్ కనబరిచాడు, ఇక ఫైట్స్ లో ఇరగదీసాడనే చెప్పుకోవాలి యావరేజ్ గా మొత్తం సినిమా సక్సెస్ లో భాగం ఇవ్వాల్సి వస్తే 50% ఒక్క నితిన్ కే ఇవ్వొచ్చు (ఈ సినిమా వరకూ), ఇక ఇంకో అట్రాక్షన్ నిన్నటి తరం యాక్షన్ కింగ్ అర్జున్ అటు కోలీవుడ్ లోనూ ఇటు టాలీవుడ్ లోనూ హీరోగా రాణించి ఇప్పటికీ ఇంకా హీరోగా నటిస్తున్న అర్జున్ ఈ సినిమాలో పూర్తి విలన్ గా కనిపించి మెప్పించాడు. నిజానికి నితిన్ నటన ఎక్కువగా నచ్చటానికి అర్జున్ ని మించి పెరార్మేన్స్ చూపించాలన్న తపన అనికూడా అనుకోవచ్చు.





# గీతంలో ఎపి బయో సదస్సు ముగింపు




సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డవలప్‌మెంట్ బోర్డు, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎపి బయో 2017 రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి హాజరైన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజయ్ వి. మల్‌హోత్రా మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో బయో టెక్నాలజీ రానున్న కాలంలో కీలక పాత్ర పోషించనుందని ముఖ్యంగా భారతదేశంలో వైద్యం పై అయ్యే వ్యయాన్ని తగ్గించడానికి బయోటెక్నాలజీ పరిశోధనలు ఆధారం కానున్నాయని పేర్కొన్నారు. ఇండో-యుఎస్ సెంటర్ ఫర్ నాన్ కమ్యూనికబుల్ డిసీజస్ డైరక్టర్‌గా వ్యవహరిస్తున్న ఆయన తమ పరిశోధనా వివరాలను వెల్లడిస్తూ ప్రపంచ దేశాలలో 51 శాతం మరణాలు హృద్రోగం, ఛాతి సంబంధ సమస్యలు, కేన్సర్, మధుమేహం వల్ల సంభవిస్తున్నాయని భారతదేశంలో ప్రజల ఆహారపు అలవాట్లు కారణంగా ఈ వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. భారతదేశంలో కార్బోహైడ్రేట్ ఆధారిత ఆహారం తీసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల చిన్న వయస్సులో ఉన్న వారికి కూడా మధుమేహం వ్యాపిస్తోందని ఈ కారణంగానే భారతదేశాన్ని "షుగర్ బాంబ్" గా వైద్య చరిత్రలో పేర్కొంటున్నారని తెలిపారు. ఈ రోగాలకు సంబంధించి నాణ్యతతో కూడిన ఔషధాలు మార్కెట్‌లో సరియైన విధంగా లభించకపోవడం వ్యాధులు పెరగడానికి కారణమవుతోందని తెలిపారు. 2040 సంవత్సరం నాటికి భారతదేశంలోని ప్రజలు ఆరోగ్యంపై ఖర్చు చేసే మొత్తం 4.5 ట్రిలియన్‌లుగా ఉంటుందన్నది అంచనాగా పేర్కొన్నారు. పెరుగుతున్న ఆరోగ్య సమస్యలపై పరిశోధకులు దృష్టి సారించాలన్నారు. ఇసాయ్ ఫార్మా నాలెడ్జ్ సెంటర్ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ గిరీష్ దీక్షిత్ మాట్లాడుతూ ఔషధ పరిశ్రమల రంగం ప్రస్తుతం సవాళ్లను ఎదుర్కొంటుందని ముఖ్యంగా ఔషధ నియంత్రణ చట్టాలు కఠినంగా అమలు కావడంతో నాణ్యత లేని ఔషధ పరిశ్రమలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ విషయంలో ఔషధ పరిశ్రమల ఉత్పాదకతలో నాణ్యతా ప్రమాణాలను పాటించడానికి అవసరమైన పరిశోధనా సహకారం గీతం వంటి విశ్వవిద్యాలయాలు అందించాలని కోరారు. ఇన్‌క్లీన్ ట్రస్టు ఇంటర్నేషనల్ ప్రాజెక్టు డైరక్టర్ డాక్టర్ మనోజ్‌కుమార్ దాస్ మాట్లాడుతూ దేశంలో జనాభాకు సరిపడినంతగా వైద్య సధుపాయాలు విస్తరించలేదని ఈ కారణంగా సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని టెలి మెడిసిన్, మొబైల్ హెల్త్, డిజిటల్ డయాగ్నసిస్, అల్ట్రా ఫాస్ట్ స్కానర్, రోబోటిక్స్, హెల్త్ ఇన్ఫర్మేటిక్స్ పై దృష్టి సారించాలని సూచించారు.

కార్యక్రమంలో గ్రాన్యూల్స్ ఒమ్నికెమ్ సంస్థ సిఇఓ డాక్టర్ కె.వి.వి.రాజు, ఎక్స్‌కోడ్ లైఫ్ సైన్సెస్ డైరక్టర్ డాక్టర్ అబ్దుల్ రబ్, హెలిక్స్ ఆన్ హెల్త్ కేర్ డైరక్టర్ విజయ శంకర రాజా ఫ్రాస్ట్ సల్విన్ సంస్థ సిఇఓ ఉమేష్‌లాల్ తదితరులు పాల్గొని బయోటెక్నాలజీ మరియు జీవ శాస్త్ర పరిశోధనలో మార్పులను సూచించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, కో-కన్వీనర్‌లు డాక్టర్ ఎస్.సత్యన్నారాయణ, ప్రొఫెసర్ ఎమ్.రామారావు, ప్రొఫెసర్ హేమ ప్రకాష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే రక్త కొరత నివారణ

## ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు



ఆంధ్ర విశ్వవిద్యాలయం: యువతలో అవగాహనతోనే సమాజంలో రక్తకొరత నివారణ సాధ్యమవుతుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సమాజంలోని రక్త కొరతను తీర్చడమే లక్ష్యంగా యువత ముందుకు సాగాలన్నారు. విశాఖతో పాటు విశాఖ గ్రామీణ ప్రాంతాల రక్త అవసరాలను తీర్చేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం కృషి చేస్తుందన్నారు. ఇందుకు అనుగుణంగా ఏడా భారీ ఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది 2000 యూనిట్లు రక్త సేకరణే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా వరుసగా ఏయూలో రక్తదాన శిబిరాలు జరుగనున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్‌లో మేగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రక్తదాన శిబిరం నిర్వహించిన డాక్టర్ యుగంధర్, డాక్టర్ ఇమ్మానియేల్ రాజులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అవధాని, సింబయోసిన్ సీఈఓ ఓ.నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా వేదికగా

# టీ-20 ప్రపంచకప్ పోటీలు!




దిల్లీ: 2018 నవంబరులో మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది. అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా మహిళల టీ20 ప్రపంచకప్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఐసీసీ నిర్వాహకులు తాజాగా వెల్లడించారు.

ఈ సందర్భంగా ఇరు దేశాలకు చెందిన ఐసీసీ ప్రతినిధులు ఫరా గోర్సి, జాని గ్రేవ్ మాట్లాడుతూ.. టోర్నీలో భాగంగా వీలైనన్ని ఎక్కువ మ్యాచ్‌లను ఫ్లోరిడాలోని లాడెర్‌హిల్ మైదానంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ మైదానంలో గతంలో కరేబియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహించారు. 2016లో భారత్-వెస్టిండీస్ మ్యాచ్‌తో పాటు ఎన్నో అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చినట్లు వారు చెప్పారు. అమెరికాలో ఎంతో మంది మహిళా క్రికెటర్లు ఉన్నారు. యూఎస్‌ఏ పేరుతో జట్టు కూడా ఉంది. అయినప్పటికీ అమెరికాలో క్రికెట్‌ను అభివృద్ధి చేయాల్సి ఉంది. ఈ క్రమంలోనే మేము వెస్టిండీస్‌తో కలిసి మహిళల టీ20 ప్రపంచకప్ నిర్వహించాలని భావించి, జూన్‌లోనే ఐసీసీని సంప్రదింపులు జరిపాం అని ఫరా తెలిపారు.


# తొలిత్రైమాసికంలో ఎస్బీఐ మూడింతల వృద్ధి

దిల్లీ: దేశీయ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తొలి త్రైమాసికంలో అంచనాలను మించి రాణించింది. గతేడాదితో పోలిస్తే.. మూడింతల వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం రూ. 3,105.35కోట్లకు పెరిగింది. గతేడాది ఇదే సమయంలో బ్యాంకు నికర లాభం రూ. 867.32కోట్లుగా ఉంది. ఇక 2016-17 తొలి త్రైమాసికంలో బ్యాంకు ఆదాయం రూ. 69,414.82కోట్లు ఉండగా.. ప్రస్తుత ఏడాది జూన్ త్రైమాసికంలో ఆదాయం రూ. 70,776.56కోట్లకు పెరిగింది.

కాగా.. 2016-17 చివరి త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తులు 6.9శాతం ఉండగా.. ఈ ఏడాది జూన్ త్రైమాసికంలో అవి 9.97శాతానికి పెరిగాయి.

# జావెలిన్ త్రోయర్ దావీందర్ సింగ్ సంచలనం

## ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కి అర్హత




లండన్: ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన జావెలిన్ త్రోయర్ దావీందర్ సింగ్ కంగ్ ఫైనల్స్‌కి అర్హత సాధించి సంచలనం సృష్టించాడు. భారత్‌కు చెందిన జావెలిన్ త్రోయర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్స్‌కి అర్హత సాధించడం ఇదే మొదటిసారి.

స్థానిక కాలమానం ప్రకారం పోటీల్లో దావీందర్ సింగ్ జావెలిన్‌ను 83మీటర్లు విసరడంతో ఫైనల్‌కి అర్హత సాధించాడు. భుజం గాయంతో బాధపడుతున్న దావీందర్ గ్రూప్-బి నుంచి పోటీలో పాల్గొన్నాడు. తొలి రెండు ప్రయత్నాల్లో 82.22మీటర్లు, 82.14మీటర్లు విసిరి విఫలమైన అతడు మూడో ప్రయత్నంలో నిర్దేశించిన 83మీటర్లను దాటడంతో అతను ఫైనల్‌కి దూసుకెళ్లాడు. శుక్రవారం ఫైనల్ పోటీలు జరగనున్నాయి. గ్రూప్-ఎ నుంచి ఐదుగురు, గ్రూప్-బి నుంచి ఏడుగురు ఫైనల్‌కి అర్హత సాధించారు. ఇదే ఈవెంట్‌లో భారత్‌కు చెందిన మరో అథ్లెట్ నీరజ్ చోప్రా ఫైనల్‌కి అర్హత సాధించలేకపోయాడు. ఈ సందర్భంగా దావీందర్ సింగ్ మాట్లాడుతూ.. నేను బరిలో దిగే సమయానికి నీరజ్ ఫైనల్‌కి అర్హత సాధించలేదని తెలిసింది. ఎలాగైనా ఫైనల్‌కి అర్హత సాధించాలని అప్పుడే నిర్ణయించు కున్నాను. దేశానికి ఏదైనా చేయాలి. గతంలో ఏ భారతీయుడు అందుకోలేని ఘనత ఇప్పుడు నేను అందుకున్నాను. ఇదంతా దేవుడి దయ. ఈ ఏడాది మేలో ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ పోటీలు జరిగే సమయంలో కుడి భుజానికి గాయమైంది. ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాను. ఫైనల్‌లో మెరుగైన ప్రదర్శన చేసి దేశానికి పతకం అందిస్తాను అని దావీందర్ సింగ్ తెలిపాడు.

# పద్మావతినగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు

- రహదారులు, వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు
- పార్కుల ఏర్పాటుకు ఆర్.డబ్ల్యులు ముందుకు రావాలి
- రోడ్ ప్రక్కన పొదలను తొలగించండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: జివియంసి ఆరవ జోన్ 72వ వార్డు పద్మావతినగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన 72వ వార్డులో పర్యటించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు రహదారులు, విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు విన్నవించగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా పార్కుల ఏర్పాటుకు అనుమతినివ్వాలని స్ధానికులు, ఆర్.డబ్ల్యుఏలు కోరగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని కమిషనర్ హామినిచ్చారు. పార్కుల ఏర్పాటుకు ఆర్.డబ్ల్యు.ఏలు 1/3 వంతు మొత్తం అంచనా వ్యయంలో డిపాజిట్ చేసి ప్రతిపాదనలు సమర్పిస్తే ఉద్యాన సహాయ సంచాలకులు పార్కుకు సంబంధించి చర్యలు తీసుకొంటారని తెలిపారు. రోడ్ ప్రక్కన పొదలు పెరిగి ఇబ్బందు లెదుర్కోంటున్నట్లు పేర్కొనగా పొదలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. గతంలో షిప్‌యార్డ్ లే అవుట్ సింహాచల నగర్‌లో పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని పేర్కొనగా తాజా పరిస్థితి పరిశీలించి మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

పర్యటనలో ఇ.ఇ నరశింహారావు, శానిటరీ సూపర్‌వైజర్ ప్రసాద్, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 85 ఏళ్ల రికార్డుపై

# విరాట్ సేన గురి!



న్యూఢిల్లీ: ఇప్పటికే శ్రీలంకతో టెస్టు సిరీస్‌ను గెలిచి మంచి ఊపు మీద ఉన్న భారత క్రికెట్ జట్టు సరికొత్త రికార్డుపై దృష్టి సారించింది. మూడు టెస్టుల సిరీస్ ను వైట్ వాష్ చేసి అరుదైన ఘనతను సొంతం చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. చివరిదైన మూడో టెస్టును భారత జట్టు గెలిచిన పక్షంలో.. విదేశాల్లో మూడు టెస్టుల సిరీస్ ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత క్రికెట్ జట్టుగా విరాట్ సేన నిలుస్తోంది. భారత జట్టు తన 85 ఏళ్ల టెస్టు ప్రయాణంలో విదేశాల్లో మూడు టెస్టుల సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసిన దాఖలాలు లేవు. ఆ రికార్డును విరాట్ సేన తన ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ప్రస్తుతం ఆ ఘనతను సాధించేందుకు భారత జట్టు కసరత్తులు చేస్తోంది. నేడు ఉదయం గం.10.00ని.లకు పల్లెకెలె ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్ -శ్రీలంక జట్ల మధ్య మూడో టెస్టు మ్యాచ్ ఆరంభం కానుంది. ఇదిలా ఉంచితే, గత రెండు టెస్టు మ్యాచ్ ల్లో భారత జట్టు ఘన విజయాలు సాధించిన సంగతి తెలిసిందే. గాలేలో జరిగిన తొలి టెస్టులో భారత జట్టు 304 పరుగుల తేడాతో విజయం సాధించగా, కొలంబోలో జరిగిన రెండో టెస్టులో ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో భారీ విజయాన్ని భారత్ సొంతం చేసుకుంది. తద్వారా మూడు టెస్టుల సిరీస్ ను ఇంకా మ్యాచ్ ఉండగానే 2-1తో గెలిచింది.

## తూర్పు నావికాదళాన్ని సందర్శించిన

# సర్జన్ వైస్అడ్మిరల్ పవార్




విశాఖపట్నం: డైరెక్టర్ జనరల్ మెడికల్ సర్వీసెస్ (నేవి), ఇంటిగ్రేటెడ్ హెడ్‌క్వార్టర్స్, రక్షణ మంత్రిత్వ శాఖ (నేవి), విఎస్ఎం, పిహెచ్ఎస్ సర్జన్ వైస్ అడ్మిరల్ ఏఏ పవార్ నాలుగు రోజుల పర్యటనార్థం తూర్పు నావికాదళాన్ని సందర్శించారు. తూర్పు నావికాదళం, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ హెచ్‌సిఎస్ బిస్త్‌తో ఆయన సమావేశమమై పలు అంశాలను చర్చించారు. తదుపరి ఆయన ఇండియన్ నేవల్ హాస్పిటల్ షిప్ కల్యాణి మరియు నగరంలోని ఇతర నేవల్ యూనిట్లను సందర్శించి వాటి పని తీరును మరియు అక్కడి వైద్య సౌకర్యాలను గూర్చి తెలుసుకున్నారు. ఆయన సందర్శనలో భాగంగా అక్కడి వైద్య, డెంటల్ అధికారులు మరియు వైద్య సిబ్బందితో కూడా సంభాషించారు. ఈ నెల 14న జరగనున్న వార్షిక సైకియాట్రిక్ సదస్సులో పాల్గొని ఆయన తిరుగు ప్రయాణం అయ్యారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com